RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | గురువారం, ఏప్రిల్ 23, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 17 | పేజీలు: 8 | వెల : రూ.1

ఆటో డెబిట్ చెల్లింపులపై

ఆర్‌బీఐ గుడ్‌న్యూస్..

ఆటో డెబిట్ చెల్లింపులకు ఓటీపీ నిబంధనల సడలింపు

రూ.15,000 వరకు చెల్లింపులకు ఓటీపీ నుంచి మినహాయింపు

బీమా, సిప్, క్రెడిట్ కార్డులకు లక్ష రూపాయల వరకు వెసులుబాటు

చెల్లింపులకు ముందు, తర్వాత కొనసాగనున్న ఎస్సెమ్మెస్ అలర్ట్‌లు

కల్లులో కల్తీకి డ్రగ్స్..

హైదరాబాద్‌లో 17 కోట్ల మత్తుపదార్థాలు సీజ్!

హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ రాకెట్‌ను ఛేదించిన ఎన్‌సీబీ

మౌలాలిలో రూ.17.40 కోట్ల విలువైన అల్ప్రజోలామ్ స్వాధీనం

కల్లులో కల్తీ చేసేందుకు డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు వెల్లడి

ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న అధికారులు

ట్రక్కు బీభత్సం..

కాలి బూడిదైన 11మంది ప్రయాణికులు

ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో ఘటన

బ్రేకులు ఫెయిల్ కావడంతో పలు వాహనాలను ఢీకొట్టిన ట్రక్కు

బొలెరో వాహనంలో మంటలు చెలరేగి 11 మంది సజీవ దహనం

మృతుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందన్న పోలీసులు

ప్రమాదంపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశం

తెలంగాణలో

ఆరుగురు ఐపీఎస్‌లకు డైరెక్టర్ జనరల్ హోదా

పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

డీజీగా పదోన్నతి పొందినవారిలో మహేశ్ భగవత్, స్వాతి లక్రా, సజ్జనార్

లా అండ్ ఆర్డర్ అదనపు డీజీగా ఉన్న మహేశ్ భగవత్



కేసీఆర్, హరీశ్‌కు ఊరట

ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలొద్దు: హైకోర్టు

సహజ న్యాయ సూత్రాల ఉల్లంఘనపై హైకోర్టు సీరియస్

ఆరోపణలు అర్థరహితమన్న ధర్మాసనం.. కమిషన్ పరిధి మించిందని అభిప్రాయం

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఆ నివేదికను ఆధారంగా తీసుకుని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మాజీ సీఎస్ ఎస్‌కే జోషి, మాజీ ప్రత్యేక కార్యదర్శి స్మితా సబర్వాల్‌పై ఎలాంటి చర్యలు తీసుకోరాదని రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. నివేదికలో పేర్కొన్న ఆరోపణలు అర్థరహితంగా ఉన్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. విచారణ పేరుతో కమిషన్ తన పరిధిని దాటి వ్యక్తుల ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడం తగదని గట్టిగా పేర్కొంది. నిర్ధారిత విధానాలు, చట్టపరమైన నిబంధనలు పాటించకుండా నివేదిక సిద్ధం చేసిన తీరు ఆమోదయోగ్యం కాదని తెలిపింది. చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌ల ధర్మాసనం సుదీర్ఘ వాదనలు విన్న అనంతరం ఈ తీర్పును ప్రకటించింది. విచారణ సమయంలో సంబంధిత వ్యక్తులకు తమ వాదనలు వినిపించే అవకాశం ఇవ్వకపోవడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని స్పష్టం చేసింది. ఆరోపణలు చేసే ముందు నోటీసులు ఇవ్వకపోవడం, ఆధారాలు అందించకపోవడం వంటి అంశాలను కోర్టు తీవ్రంగా పరిగణించింది. సెక్షన్ 8బీ, 8సీ ప్రకారం కల్పించాల్సిన రక్షణలను పాటించకపోవడం

- మిగతా 2వ పేజీలో

దావోస్, రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లోని ఎంవోయూలపై

రేవంత్ రెడ్డి సమీక్ష

కంపెనీలకు సౌకర్యాలు, భవిష్యత్తు అవసరాలపై ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని సూచన

ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలని సూచన

ప్రముఖ సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న ముఖ్యమంత్రి

దావోస్, రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలకు భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ రెండు సదస్సుల్లో జరిగిన ఎంవోయూలపై ఆయన బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రౌండ్ అయిన కంపెనీలు, పెండింగ్ అంశాలు, ఫ్యూచర్ సిటీ, ఇతర ప్రాంతాల్లో సంస్థలకు కేటాయించాల్సిన భూమి వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పెట్టుబడులు పెట్టే కంపెనీలకు సౌకర్యాలు, భవిష్యత్తు అవసరాలపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని డేటా సెంటర్లు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించి, ప్రముఖ సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి అన్నారు. ఆయా సంస్థలు రాష్ట్రంలో త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని అన్నారు.

రైతులు, ప్రజల విజయమిదే: కేటీఆర్

హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ కుతంత్రాలకు చెక్

కాంగ్రెస్--బీజేపీ కలసి పని చేస్తున్నాయన్న ఆరోపణ

పాలనపై దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి సూచన

హైదరాబాద్: తెలంగాణ ఉన్నంతకాలం కాళేశ్వరం ప్రాజెక్టు నిలిచే ప్రాజెక్టేనని, గోదావరి ప్రవహించేంతవరకూ దాని రూపకర్తగా మాజీ సీఎం కేసీఆర్ పేరు నిలిచిపోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు స్పష్టం చేశారు. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు కేవలం ఒక న్యాయ నిర్ణయం మాత్రమే కాకుండా రాజకీయంగా జరుగుతున్న కుట్రలకు గట్టి చెక్ పెట్టిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కేసీఆర్‌పై అబద్ధ ఆరోపణలు, దుష్ప్రచారం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించాలని చేసిన ప్రయత్నాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. కోర్టు తీర్పుతో ఆ కుట్రలన్నీ కూలిపోయాయని, ఇది రైతులు మరియు రాష్ట్ర ప్రజల విజయం అని వ్యాఖ్యానించారు. ఘోష్ కమిషన్ నివేదికపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ నివేదికకు విశ్వసనీయత లేదని, అది అసలు నిష్పక్షపాత విచారణ కాదని, రాజకీయ ప్రేరేపిత పత్రంగా మారిందని

- మిగతా 2వ పేజీలో

హర్ముజ్ జలసంధిలో కొత్త టెన్షన్..

ఇంటర్నెట్ కేబుళ్లపై ఇరాన్ హెచ్చరిక!

గల్ఫ్‌లో ఇంటర్నెట్ కేబుళ్ల భద్రతపై ఇరాన్ అనుకూల మీడియా హెచ్చరిక

హర్ముజ్ జలసంధి గుండా వెళ్లే కేబుళ్లు లక్ష్యంగా మారవచ్చని సూచన

కేబుళ్లు దెబ్బతింటే గల్ఫ్ దేశాల కనెక్టివిటీకి తీవ్ర విఘాతం తప్పదని ఆందోళన

ఇది గల్ఫ్ దేశాలకు ఇరాన్ పంపుతున్న వ్యూహాత్మక సంకేతమన్న విశ్లేషకులు

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇరాన్ అనుకూల మీడియా నుంచి ఒక కొత్త హెచ్చరిక వెలువడింది. గల్ఫ్ ప్రాంతంలో తదుపరి సంక్షోభం చమురు రవాణా మార్గాల్లో కాకుండా, సముద్ర గర్భంలో ఉన్న ఇంటర్నెట్ కేబుళ్ల ద్వారా రావచ్చని పరోక్షంగా సూచించింది. ఈ పరిణామం గల్ఫ్ దేశాల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. ఇరాన్‌కు చెందిన తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ విడుదల చేసిన ఒక నివేదిక హర్ముజ్ జలసంధిలోని సముద్రగర్భ డేటా కేబుళ్ల బలహీనతను ఎత్తి చూపింది. "ప్రమాదవశాత్తు లేదా ఉద్దేశపూర్వకంగానైనా ఒకేసారి అనేక ప్రధాన కేబుళ్లకు నష్టం జరిగితే, పర్షియన్ గల్ఫ్ వ్యాప్తంగా తీవ్ర అంతరాయాలు ఏర్పడతాయి" అని ఆ నివేదిక

- మిగతా 2వ పేజీలో

ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్య..

ఖర్గేకు ఈసీ నోటీసులు

ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్యల ఆరోపణలపై ఖర్గేకు ఈసీ నోటీసు

24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని కాంగ్రెస్ అధ్యక్షుడికి ఆదేశం

ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈసీకి ఫిర్యాదు చేసిన బీజేపీ

తన వ్యాఖ్యలను తప్పుగా అన్వయించారని ఖర్గే వివరణ

భారత్‌ను తాకితే 'డాట్ డాట్ డాట్'.. పాక్‌కు రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్!

పహల్గాం ఉగ్రదాడికి ఏడాది

జర్మనీ నుంచి పాక్‌కు హెచ్చరికలు జారీ చేసిన రాజ్‌నాథ్

భారత్ సైనిక శక్తి మరింత పెరిగిందని వ్యాఖ్య

పహల్గాం ఉగ్రదాడి జరిగి నేటికి సరిగ్గా ఏడాది. పహల్గాం సమీపంలోని బైసరణ్ వ్యాలీలో పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జర్మనీ పర్యటనలో ఉన్నప్పటికీ, అక్కడి నుంచే పాకిస్థాన్‌కు అత్యంత శక్తిమంతమైన హెచ్చరికలు జారీ చేశారు. "భారత్ తనంతట తానుగా

- మిగతా 2వ పేజీలో

వాయిస్ ఆఫ్ ప్రజలు

గురువారం, ఏప్రిల్ 23, 2026

ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్య.. ఖర్గేకు ఈసీ నోటీసులు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 'ఉగ్రవాది' అని వ్యాఖ్యానించారన్న ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తీవ్రంగా స్పందించింది. ఈ వ్యాఖ్యలపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఖర్గేకు నోటీసులు జారీ చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా, రాజకీయ గౌరవాన్ని దెబ్బతీసేలా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని ఈసీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. బుధవారం కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, నిర్మలా సీతారామన్, అర్జున్ రామ్ మేఘ్వాల్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్‌తో కూడిన ఉన్నత స్థాయి బీజేపీ ప్రతినిధి బృందం ఎన్నికల సంఘాన్ని కలిసి ఖర్గే వ్యాఖ్యలపై ఫిర్యాదు చేసింది. ప్రధానిపై కాంగ్రెస్ అధ్యక్షుడు విషం చిమ్మే వ్యాఖ్యలు చేశారని, రాజకీయాల్లో హద్దులు మీరేవారికి ఒక హెచ్చరికగా నిలిచేలా ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, ప్రధానిపై ఖర్గే వాడిన భాష పట్ల బీజేపీ తీవ్ర ఆగ్రహంతో, విచారంతో ఉందని తెలిపారు. "ప్రధాని మోదీని 'ఉగ్రవాది' అని పిలవడం కేవలం ఒక వ్యాఖ్య కాదు, ఇది యావత్ దేశాన్ని అవమానించడమే. ఇలాంటి నీచమైన ప్రవర్తనను సహించలేం" అని ఆయన స్పష్టం చేశారు.

వివాదం నేపథ్యం.. ఖర్గే వివరణ

మంగళవారం చెన్నైలో జరిగిన ఒక మీడియా సమావేశంలో, ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఖర్గే ప్రధానిని ఉద్దేశించి 'ఉగ్రవాది' అనే పదాన్ని ఉపయోగించడంతో ఈ వివాదం మొదలైంది. అయితే, తన వ్యాఖ్యలను తప్పుగా అన్వయించారని ఆయన తర్వాత వివరణ ఇచ్చారు. "నేను మోదీని ఉగ్రవాది అని అనలేదు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, దర్యాప్తు సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను భయపెడుతున్నారనే ఉద్దేశంతో ఆ మాట అన్నాను" అని ఖర్గే స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో దేశంలో భయానక వాతావరణం నెలకొందని విమర్శించే క్రమంలోనే తాను ఆ వ్యాఖ్యలు చేశానని ఆయన తెలిపారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, ఖర్గే క్షమాపణ చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ రాజకీయాల స్థాయిని దిగజార్చుతోందని ఆరోపించారు.

ఆటో డెబిట్ చెల్లింపులపై ఆర్‌బీఐ గుడ్‌న్యూస్.. ఇక ఓటీపీ అవసరం లేదు!

ఆటో డెబిట్ చెల్లింపులకు ఓటీపీ నిబంధనల సడలింపు

రూ.15,000 వరకు చెల్లింపులకు ఓటీపీ నుంచి మినహాయింపు

బీమా, సిప్, క్రెడిట్ కార్డులకు లక్ష రూపాయల వరకు వెసులుబాటు

చెల్లింపులకు ముందు, తర్వాత కొనసాగనున్న ఎస్సెమ్మెస్ అలర్ట్‌లు

కరెంట్ బిల్లు, గ్యాస్, ఓటీటీ సబ్‌స్క్రిప్షన్‌ల వంటి రికరింగ్ చెల్లింపులు చేసేవారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) శుభవార్త చెప్పింది. ప్రతిసారీ ఓటీపీ ఎంటర్ చేయాల్సిన అవసరం లేకుండా, రూ.15,000 వరకు ఆటోమేటిక్ చెల్లింపులకు అనుమతిస్తూ నిబంధనలను సడలించింది. దీంతో తరచూ చేసే పేమెంట్లు మరింత సులభతరం కానున్నాయి. వినియోగదారుల సౌలభ్యం కోసం ఆర్‌బీఐ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ బిల్లులకు రూ.15,000 పరిమితి వర్తించనుండగా, బీమా ప్రీమియం, మ్యూచువల్ ఫండ్ సిప్ , క్రెడిట్ కార్డు చెల్లింపుల వంటి వాటికి ఈ పరిమితిని రూ.లక్ష వరకు పెంచారు. ఈ మొత్తానికి మించి లావాదేవీ జరిపితే మాత్రం ఓటీపీ తప్పనిసరిగా ఎంటర్ చేయాల్సి ఉంటుంది. అయితే, ఏదేని సేవ కోసం తొలిసారి ఆటో డెబిట్ ఏర్పాటు చేసుకునేటప్పుడు, మొత్తం ఎంతైనా సరే ఓటీపీని నమోదు చేయడం తప్పనిసరి. ఓటీపీ అవసరం లేకుండా డబ్బులు డెబిట్ అయినప్పటికీ, భద్రత విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. చెల్లింపు జరగడానికి కనీసం 24 గంటల ముందు, ఆ తర్వాత కూడా సంబంధిత బ్యాంకులు వినియోగదారులకు ఎస్సెమ్మెస్ ద్వారా అలర్ట్ సందేశాలు పంపిస్తాయి. ఈ ప్రక్రియ యథాతథంగా కొనసాగుతుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో వినియోగదారులకు సౌలభ్యం పెరగనుంది. ఫోన్‌కు సిగ్నల్ లేకపోవడం, ఓటీపీ ఆలస్యంగా రావడం వంటి కారణాలతో చెల్లింపులు విఫలమయ్యే సమస్యలు ఇక ఉండవు. తద్వారా సేవల అంతరాయంతో పాటు క్రెడిట్ కార్డు, విద్యుత్ బిల్లుల ఆలస్యానికి విధించే జరిమానాల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.



తెలంగాణలో ఆరుగురు ఐపీఎస్‌లకు డైరెక్టర్ జనరల్ హోదా

పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

డీజీగా పదోన్నతి పొందినవారిలో మహేశ్ భగవత్, స్వాతి లక్రా, సజ్జనార్

లా అండ్ ఆర్డర్ అదనపు డీజీగా ఉన్న మహేశ్ భగవత్

హైదరాబాద్ : తెలంగాణలో ఆరుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులకు డైరెక్టర్ జనరల్ (డీజీ)గా పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతి పొందినవారిలో అదనపు డీజీలు మహేశ్ భగవత్, స్వాతి లక్రా, వీవీ శ్రీనివాసరావు, చారుసిన్హా, అనిల్ కుమార్, వీసీ సజ్జనార్ ఉన్నారు. మహేశ్ భాగవత్ ప్రస్తుతం లా అండ్ ఆర్డర్ అదనపు డీజీగా ఉండగా, స్వాతి లక్రా స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్ డీజీగా ఉన్నారు. వీవీ శ్రీనివాసరావు తెలంగాణ పోలీసు నియామక మండలి చైర్మన్‌గా ఉన్నారు. సీఐడీ, మహిళా భద్రతా విభాగం, ఏసీబీ ఏడీజీగా చారు సిన్హా విధులు నిర్వహిస్తున్నారు. అనిల్ కుమార్ గ్రేహౌండ్స్ ఏడీజీగా ఉండగా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ప్రస్తుతం వీసీ సజ్జనార్ ఉన్నారు.

ట్రక్కు బీభత్సం.. కాలి బూడిదైన 11 మంది ప్రయాణికులు

ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో ఘటన

బ్రేకులు ఫెయిల్ కావడంతో పలు వాహనాలను ఢీకొట్టిన ట్రక్కు

బొలెరో వాహనంలో మంటలు చెలరేగి 11 మంది సజీవ దహనం

మృతుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందన్న పోలీసులు

ప్రమాదంపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశం

ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో బుధవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బ్రేకులు ఫెయిల్ అయిన ఒక ట్రక్కు నియంత్రణ కోల్పోయి పలు వాహనాలను ఢీకొట్టడంతో 11 మంది సజీవ దహనమయ్యారు. ఈ ఘటనలో ట్రక్కు డ్రైవర్ కూడా తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం బుధవారం రాత్రి 8:30 గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ద్రమాండ్‌గంజ్ లోయ నుంచి లసోడా ప్రాంతం వైపు వస్తున్న ట్రక్కుకు బ్రేకులు ఫెయిల్ కావడంతో అదుపుతప్పింది. మొదట ఓ కంటైనర్‌ను ఢీకొట్టి, ఆపై ఈ రెండు వాహనాల మధ్య చిక్కుకున్న ఒక ఆల్టో కారును నుజ్జునుజ్జు చేసింది. అంతటితో ఆగకుండా ప్రయాణికులతో వెళ్తున్న బొలెరో వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో బొలెరోలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనంలో చిక్కుకుపోయిన ప్రయాణికులు మంటల్లో కాలి బూడిదయ్యారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 11 మంది మరణించినట్లు సీనియర్ పోలీస్ అధికారిణి అపర్ణా రజత్ కౌశిక్ ధ్రువీకరించారు. మృతుల వివరాలు సేకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కొందరి కుటుంబ సభ్యులను గుర్తించి వారికి సమాచారం అందించామని తెలిపారు. ప్రమాదం గురించి తెలియగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన ట్రక్కు బీహార్ రిజిస్ట్రేషన్‌తో ఉండగా, మరో ట్రక్కు మధ్యప్రదేశ్‌కు చెందినదిగా పోలీసులు గుర్తించారు. కార్లలో ఒకటి సోన్‌భద్ర జిల్లాకు, మరొకటి మీర్జాపూర్ జిల్లాకు చెందినవని తెలిపారు. ఈ దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోంది.

కాళేశ్వరం విచారణ.. హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు : ఉత్తమ్ కుమార్‌రెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న కేసీఆర్, హరీశ్ రావు, కొందరు అధికారులపై తక్షణమే ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో, హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈ తీర్పును బీఆర్ఎస్ నేతలు క్లీన్ చిట్‌గా భావించడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. హైకోర్టు ఎక్కడా పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటును తప్పుబట్టలేదని, దాని నియామకాన్ని పూర్తిగా సమర్థించిందని మంత్రి గుర్తు చేశారు. మేడిగడ్డ సహా మూడు బ్యారేజీలలో లోపాలు ఉన్నాయని కమిషన్ స్పష్టంగా చెప్పిందని, ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయన్న వాస్తవంలో మార్పు లేదని తెలిపారు. హైకోర్టు తీర్పుపై రేపు జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపిన తర్వాత ప్రభుత్వం తన తదుపరి అడుగులను ప్రకటిస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

బీజేపీ - బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం: మహేశ్ కుమార్‌గౌడ్

కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు సాంకేతికపరమైన అంశాలకే పరిమితమన్న మహేశ్ గౌడ్

కాళేశ్వరంలో భారీ అవినీతి జరిగిందన్నది జగమెరిగిన సత్యమని వ్యాఖ్య

బాధ్యులైన వారు ఎప్పటికైనా శిక్ష అనుభవించాల్సిందేనన్న పీసీసీ అధ్యక్షుడు

కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టు తాత్కాలికంగా స్టే విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ తీర్పు కేవలం సాంకేతికపరమైన అంశాలకే పరిమితమని, అవినీతి జరగలేదని కోర్టు ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేశారు. కోర్టు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను కానీ, దాని విచారణను కానీ తప్పుబట్టలేదని... కేవలం నివేదిక రూపకల్పనలో అనుసరించిన విధానాన్ని మాత్రమే ప్రశ్నించిందని ఆయన వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందన్నది జగమెరిగిన సత్యమని, బాధ్యులైన వారు ఎప్పటికైనా శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. గతంలో ప్రధాని మోదీ, అమిత్ షా వంటి నేతలు కాళేశ్వరంను 'ఏటీఎం'తో పోల్చారని గుర్తు చేస్తూ... కాళేశ్వరం అంశంపై ఇప్పుడు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు సీబీఐ విచారణ ఎందుకు చేయించడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీల మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందం వల్లే ఈ కుంభకోణంపై కేంద్రం మౌనంగా ఉందని ఆయన ఆరోపించారు.

రైతులు, ప్రజల విజయమిదే: కేటీఆర్

ఆరోపించారు. తాము ముందుగానే చెప్పినట్టుగానే అది ఒక పక్షపాత నివేదికేనని ఇప్పుడు స్పష్టమైందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును చిన్నబుచ్చే ప్రయత్నాలు, "కూలేశ్వరం" అంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తప్పుడు అని తేలిపోయాయని కేటీఆర్ పేర్కొన్నారు. కోర్టు తీర్పుతో నిజం బయటపడిందని, ఇప్పటికైనా ప్రభుత్వం దుష్ప్రచారాన్ని ఆపి ప్రాజెక్టు మరమ్మతులపై దృష్టి పెట్టాలని సూచించారు. మేడిగడ్డ బరాజ్ మరమ్మతులు చేపట్టి నీటిని ఎత్తిపోతల ద్వారా రైతులకు ఉపయోగపడేలా చేయాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బరాజ్ ఘటనపై కూడా అనుమానాలు ఉన్నాయని, అది ఎలా, ఎప్పుడు, ఏ పరిస్థితుల్లో దెబ్బతిన్నదన్న అంశంపై స్వతంత్ర విచారణ జరపాలని కోరారు. ఎన్నికలకు ముందు నెలరోజుల్లోనే పిల్లర్లు కుంగిపోవడం వెనుక ఉన్న కారణాలను బయటపెట్టాలని అన్నారు. ఈ విషయంలో సంబంధిత సంస్థలు ఎందుకు మౌనం వహిస్తున్నాయో కూడా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండున్నరేళ్లుగా ప్రాజెక్టును పట్టించుకోకపోవడం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ప్రకృతి పరిస్థితులు, ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేవాల్సిన అవసరం ఉందని సూచించారు. రాజకీయ విమర్శలు, పరస్పర ఆరోపణలకు బదులుగా పరిపాలనపై దృష్టి పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డికి హితవు పలికారు. ఇక రాష్ట్ర రాజకీయాలపై మాట్లాడిన కేటీఆర్... కాంగ్రెస్ మరియు బీజేపీ మధ్య అవగాహన ఉందని ఆరోపించారు. పగలు ఒకరిని ఒకరు విమర్శించినా, వాస్తవంగా పరస్పరం సహకరిస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని కీలక అంశాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఒకేలా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రులు రాష్ట్ర ప్రభుత్వంపై సరైన విమర్శలు చేయకపోవడాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. వివిధ కుంభకోణాలపై విచారణ ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. ఓటుకు నోటు కేసు వంటి అంశాల్లో కూడా స్పష్టత అవసరమని అన్నారు. మొత్తంగా హైకోర్టు తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తిప్పిందని, కాళేశ్వరం ప్రాజెక్టుపై ఉన్న సందేహాలకు సమాధానం ఇచ్చిందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రాజెక్టును పూర్తి సామర్థ్యంతో వినియోగంలోకి తేవాలని ఆయన డిమాండ్ చేశారు.

కేసీఆర్, హరీశ్‌కు ఊరట

కమిషన్ వైఫల్యమని పేర్కొంది. వ్యక్తుల ప్రతిష్టకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేసే ముందు వారికి సముచిత అవకాశాలు ఇవ్వడం తప్పనిసరి అని సుప్రీంకోర్టు మార్గదర్శకాలను గుర్తు చేసింది. ఆ ప్రక్రియను పాటించకపోతే ఆ నివేదిక చెల్లుబాటు కాదని తేల్చింది. కమిషన్ నివేదికలు స్వతంత్ర సాక్ష్యాలుగా పరిగణించబడవని హైకోర్టు స్పష్టం చేసింది. సివిల్, క్రిమినల్ కేసుల్లో వాటిని ఆధారంగా తీసుకుని శిక్షలు విధించడం సాధ్యం కాదని తెలిపింది. విచారణ కమిషన్ లక్ష్యం వాస్తవాలను వెలికి తీయడమే కాని, నేర నిర్ధారణకు ప్రత్యామ్నాయం కాదని పేర్కొంది. అయితే కమిషన్‌ను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం చేసిన చర్య చట్టబద్ధమేనని కోర్టు తేల్చింది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా విచారణ కమిషన్‌ను నియమించే హక్కు ప్రభుత్వానికి ఉందని పేర్కొంది. అయితే ఆ కమిషన్ తన పరిధిలోనే పని చేయాలని, న్యాయబద్ధ విధానాలు పాటించాలని సూచించింది. ఈ తీర్పుతో కేసీఆర్, హరీశ్‌రావు సహా ఇతర పిటిషనర్లకు పెద్ద ఊరట లభించినట్లైంది. కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకునే అవకాశాన్ని కోర్టు పూర్తిగా నిలిపివేయడంతో రాజకీయంగా కూడా ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.

హర్మూజ్ జలసంధిలో కొత్త టెన్షన్..

ఇంటర్నెట్ కేబుల్లపై ఇరాన్ హెచ్చరిక!

హెచ్చరించింది. హర్మూజ్ జలసంధి ఇప్పటికే ప్రపంచ ఇంధన సరఫరాకు కీలక మార్గంగా ఉండగా, ఇప్పుడు డిజిటల్ మౌలిక వసతులకు కూడా అంతే కీలకమైన ప్రాంతంగా మారిందని పేర్కొంది. ఫాల్కన్ , ఏఏఈ-1 , సీ-మీ-వీ వంటి అనేక ప్రధాన సబ్‌మెరైన్ కేబుల్ సిస్టమ్‌లు ఈ జలసంధి నుంచే వెళ్తున్నాయి. యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, కువైట్, సౌదీ అరేబియా వంటి దేశాలు బ్యాంకింగ్, కమ్యూనికేషన్స్, క్లౌడ్ సేవల కోసం ఈ కేబుళ్లపైనే అధికంగా ఆధారపడి ఉన్నాయి. ఈ హెచ్చరికలకు బలం చేకూరుస్తూ 2024, 2025లో ఎర్ర సముద్రంలో కొన్ని కేబుళ్లు దెబ్బతిన్న ఘటనలను నివేదిక ప్రస్తావించింది. అప్పట్లో ఆ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా మరమ్మతులకు నెలల సమయం పట్టింది. యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులు కూడా గతంలో ఇలాంటి మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకుంటామని బెదిరించారు. ఈ నివేదిక కేవలం ఓ అంచనా కాదని, గల్ఫ్ దేశాలకు ఇరాన్ పంపుతున్న వ్యూహాత్మక సంకేతమని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతానికి ప్రత్యక్ష ముప్పు లేనప్పటికీ, ఈ హెచ్చరికతో కంటికి కనిపించని కీలకమైన డిజిటల్ మౌలిక వసతుల భద్రతపై ఆందోళనలు మొదలయ్యాయి.

భారత్‌ను తాకితే 'డాట్ డాట్ డాట్'..

పాక్‌కు రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్!

ఎవరిపైనా దాడి చేయదు. కానీ మా పొరుగున ఒకే ఒక దేశం ఎప్పుడూ సమస్యలు సృష్టిస్తుంది. ఆ దేశం భారత్‌ను ప్రమాదంలో పడేయాలని చూస్తే... మన ప్రతిస్పందన 'డాట్, డాట్, డాట్' స్థాయిలో ఉంటుంది" అంటూ పాక్ పేరు ఎత్తకుండానే రాజ్‌నాథ్ గట్టిగా హెచ్చరించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా గతేడాది మే నెలలో భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి ఆయన ప్రస్తావించారు. ఆ ఆపరేషన్‌లో భాగంగా పాక్ భూభాగంలోని 9 ఉగ్రవాద శిబిరాలను, 11 వైమానిక స్థావరాలను మన సైన్యం ధ్వంసం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ.. ఇప్పుడు మన సైనిక శక్తి మరింత పెరిగిందని స్పష్టం చేశారు. ఇటీవల పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'కోల్‌కతాపై దాడి చేస్తాం' అంటూ చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలపై కూడా రాజ్‌నాథ్ స్పందిస్తూ, భారత సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే తగిన బుద్ధి చెబుతామని పరోక్షంగా సమాధానమిచ్చారు.

కల్లులో కల్తీకి డ్రగ్స్..

హైదరాబాద్‌లో 17 కోట్ల మత్తుపదార్థాలు సీజ్!

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో సంచలనం రేపిన భారీ డ్రగ్స్ రాకెట్‌ను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) అధికారులు ఛేదించారు. మౌలాలి పారిశ్రామిక వాడలోని ఓ కెమికల్ యూనిట్ ముసుగులో అక్రమంగా డ్రగ్స్ తయారు చేస్తున్న కేంద్రాన్ని గుర్తించి మెరుపుదాడి చేశారు. ఈ ఆపరేషన్‌లో సుమారు రూ.17.40 కోట్ల విలువైన 69.6 కిలోల అల్ప్రజోలామ్ అనే మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఎన్‌సీబీ అధికారుల కథనం ప్రకారం, మౌలాలిలోని ఓ పారిశ్రామిక యూనిట్‌లో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు అందిన పక్కా సమాచారంతో ఈ దాడులు నిర్వహించారు. అక్కడి రెండు ప్లాస్టిక్ డ్రమ్ముల్లో దాచి ఉంచిన అల్ప్రజోలామ్‌ను గుర్తించారు. వేసవిలో కల్లుకు ఉండే అధిక డిమాండ్‌ను లక్ష్యంగా చేసుకుని, కల్లులో కల్తీ చేసేందుకు ఈ డ్రగ్స్‌ను భారీ ఎత్తున తయారు చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కల్తీ కల్లు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన ముగ్గురిలో డ్రగ్స్ తయారీలో నైపుణ్యం ఉన్న కెమిస్ట్, ముడి పదార్థాలు సరఫరా చేసే వ్యక్తి, తయారైన డ్రగ్స్‌ను స్వీకరించే వ్యక్తి ఉన్నట్లు ఎన్‌సీబీ అధికారులు తెలిపారు. వీరిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ డ్రగ్స్ నెట్‌వర్క్ వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారు, రాష్ట్రంలో ఎక్కడికి సరఫరా చేస్తున్నారనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

కథనం భావోద్వేగంతో అనుసంధానం కావాలి

గీతం కార్యశాలలో కార్పొరేట్ శిక్షకురాలు జూజర్ (జె) సూచన

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ప్రభావవంతమైన కథనం భావోద్వేగపరంగా అనుసంధానం కావాలని, ఉమ్మడి అంశాలతో, సులభంగా అర్థమయ్యేలా ఉండాలని అనుభవజ్ఞురాలైన కార్పొరేట్ శిక్షకురాలు జూజర్ (జె) సూచించారు. అదే సమయంలో వ్యంగ్యం, మితిమీరిన హాస్యం, విమర్శ లేదా సున్నితమైన అంశాల పట్ల జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని విద్యా ఆవిష్కరణ, పురోగతి కేంద్రం (సీఏఐఏ) ఆధ్వర్యంలో అధ్యాపకులలో స్వీయ-అభివృద్ధి, వృత్తిపరమైన భావప్రకటనా నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో బుధవారం 'సంభాషణ, ప్రభావం' అనే అంశంపై ఒకరోజు కార్యశాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి సారథ్యం వహించిన జూజర్ తన విస్తృత నైపుణ్యం నుంచి, ఆమె సమర్థవంతమైన నాయకత్వం, భావ ప్రకటనలో వాటి పాత్రను నొక్కి చెబుతూ, 'నాలుగు ఎం'లు -- లక్ష్యం, సభ్యులు, మనస్తత్వం, పద్ధతి -- సమర్థవంతమైన నాయకత్వం, సంభాషణలో వీటి పాత్రను వివరించారు.

అభ్యాసం యొక్క ప్రాముఖ్యత గురించి చెబుతూ, జూజార్ 'మూడు ఈ'లు -- వ్యక్తిత్వ ప్రభావం, శక్తివంతమైన భంగిమలు, అధికారంతో సంబంధం లేకుండా ప్రభావితం చేయడం, కథన శైలులను విడమరచి చెప్పారు. హార్వర్డ్ ప్రొఫెసర్ అమీ కడ్డీ అంతర్దృష్టులను ప్రస్తావిస్తూ, ఆమె అధిక, అల్ప శక్తి భంగిమల ప్రభావాన్ని ప్రదర్శించారు, తద్వారా 'మనస్సు శరీరాన్ని ప్రభావితం చేస్తుంది, ఆ శరీరం తిరిగి మనస్సును తీర్చిదిద్దుతుంది' అనే భావనను తెలియజేశారు.

సంభాషణలోని అంశాల సాపేక్ష ప్రాముఖ్యతను జూజర్ మరింత వివరిస్తూ, సంక్షిప్త వివరణ (10 శాతం), సహానుభూతి మ్యాపింగ్ (20 శాతం), భావవ్యక్తీకరణ (70 శాతం) ఉంటుందన్నారు. ఈ కార్యశాలలో పాల్గొన్నవారు తమను తాము పరిచయం చేసుకునేటప్పుడు, లేదా సంస్థకు ప్రాతినిధ్యం వహించేటప్పుడు విశ్వసనీయత లేదా నైతికత, భావోద్వేగం, తర్కం లేదా హేతువులను సమర్థవంతంగా ఉపయోగించడంపై మార్గదర్శనం చేశారు.

కథాకథనాన్ని ఒక శక్తివంతమైన సంభాషణ సాధనంగా పరిగణించడం ఈ కార్యశాల ప్రధాన లక్ష్యం. పాత్ర, సందర్భం,సంఘర్షణ, పరిష్కారం, సందేశం వంటి కీలకమైన కథన నిర్మాణాలను జూజర్ వివరించారు. 'సంఘటన-చర్య-ప్రయోజనం', 'నిర్మాణం-భాగస్వామ్యం-విశ్లేషణ' వంటి ఆచరణాత్మక విధానాలను కూడా ఆమె ప్రవేశపెట్టారు. రవిశంకర్ అయ్యర్ నటించిన వీడియోల ఆధారంగా, ప్రభావవంతమైన కథాకథనం ఎటువంటి ప్రభావాన్ని సృష్టించగలదో ఆమె వివరించారు.

ఈ కార్యశాలలో, విద్యాపరమైన ప్రభావం కోసం కథలు చెప్పడంపై ఒక మాస్టర్ క్లాస్ నిర్వహించి, ఉపన్యాసాలు చెప్పే విధానాన్ని మెరుగుపరచడం, తరగతి గదిలో విద్యార్థులను ఆకట్టుకోవడం, జాతీయ, అంతర్జాతీయ వేదికలలో అధ్యాపకుల ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. విద్యా సంస్థలలో సమర్థవంతంగా సమన్వయం సాధించడానికి, ప్రభావాన్ని చూపడానికి, సహానుభూతిని, వ్యూహాత్మక సాధనాలను ఉపయోగించుకునేలా, కోహెన్-బ్రాడ్ ఫోర్డ్ ప్రభావ నమూనాని కూడా పరిచయం చేశారు.

ఈ కార్యక్రమంలో వాస్తవ సంస్థాగత సందర్భాలకు అనుగుణంగా రూపొందించిన ముఖాముఖి చర్చలు, ఆచరణాత్మక దృశ్యాలు, విశ్లేషణాత్మక అభ్యాసాలున్నాయి. ఈ కార్యశాలను సీఏఐఏకు చెందిన మోసెస్ కోటికెలా సమన్వయం చేశారు.

తెలంగాణ ఆర్టీసీ సమ్మెకు బీఆర్ఎస్ నేతల మద్దతు

ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

బిఆర్ఎస్ నాయకులతో కలిసి సమ్మెలో పాల్గొన్న జక్క వెంకట్ రెడ్డి.

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 22 : ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవ్వడంతో కార్మిక జేఏసీ సమ్మెకు పిలునిచ్చిన నేపథ్యంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ పరిధిలోని ఉప్పల్ బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులకు సంఘీభావంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి పలు కీలక చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. సంస్థ బలోపేతానికి ఆర్థిక సహాయం అందించడం, ఉద్యోగుల జీతాల పెంపు, పెండింగ్ సమస్యల పరిష్కారం, కొత్త బస్సుల కొనుగోలు, డిపోల అభివృద్ధి వంటి చర్యలతో ఆర్టీసీని కాపాడారని తెలిపారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తోందని వారు విమర్శించారు. వెంటనే ఆర్టీసీ ఉద్యోగులతో చర్చలు జరిపి, వారి డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కౌడే పోచయ్య, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, ఆకుల మధుకర్, కందుకూరి ఆంజనేయులు, బుల్లెట్ శంకర్, అశోక్ రెడ్డి, సతీష్, శ్రీ రాములు గౌడ్, అశోక్, కిరణ్ నాయక్, పాశం నరేందర్ గౌడ్, శ్రీకాంత్, అమర్ పటేల్, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

టిఎస్ ఆర్టీసీ కార్మికుల సమ్మె, డిపోకే పరిమితం అయన కుషాయిగూడ బస్సులు

నాగారం, ఏప్రిల్ 22:-(వాయిస్ టుడే) ఆర్టీసీ పరిరక్షణ తో పాటు తమ డిమాండ్ల పరిష్కారం కోసం కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం అర్ధరాత్రి నుంచి ప్రారంభం అయ్యింది. కార్మికులు సమ్మెలో కి దిగడంతో బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. డిపోల ఎదుట కార్మికులు నిరసన కొనసాగిస్తున్నారు. కొన్ని చోట్ల ప్రైవేటు బస్సులను అడ్డు కునే ప్రయత్నాలు చేయడం తో పోలీసులు అప్రమత్తం అయి డిపోల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కుషాయిగూడ డిపో పరిధిలో నడిచే బస్సులు నిలిచిపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. సికింద్రాబాద్, ఉప్పల్, ఘట్కేసర్, కోఠి, మహిదిపట్నం, కీసర, అంకిరెడ్డిపల్లి, బోడుప్పల్, యాదగిరిగుట్ట తదితర ప్రాంతాలకు వెళ్ళే రవాణా వ్యవస్థ దెబ్బతిన్నది. **ప్రైవేటు డ్రైవర్ల సంఘీభావం.....** కుషాయిగూడ లో ప్రైవేటు బస్సు డ్రైవర్లు కూడా సమ్మెకు మద్దతిచ్చారు. తోటి కార్మికులు సమ్మెలో ఉన్నప్పుడు తాము బస్సులు నడపలేమని స్పష్టం చేశారు. సమ్మె శిబిరాలకు వెళ్లి తమ సంఘీభావాన్ని తెలిపారు.

ఆర్టీసీ సమ్మె.... మెట్రో రైల్ కు ఫుల్ డిమాండ్

నాగారం, ఏప్రిల్ 22:-(వాయిస్ టుడే) : ప్రస్తుతం ఆర్టీసీ కార్మికుల సమ్మె తో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో బస్సులు డిపోలకు పరిమితం అయ్యాయి. దీంతో ముఖ్యంగా హైదరాబాదులో విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. రోజు బస్సులలో 25 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. ఒక్కసారిగా బస్సులు నిలిచి పోవడంతో దాదాపు వారంతా మెట్రో వైపు మళ్ళారు. దీంతో మెట్రో రైళ్ళు కు ఫుల్ డిమాండ్ పెరిగింది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా ప్రయాణికులతో మెట్రో స్టేషనులు కిక్కిరిసి పోతున్నాయి. ఇసుక వేస్తే రాలనంత మంది మెట్రో స్టేషనులు నిండిపోయాయి. మెట్రో రైలు మూడు కారిడార్ల పరిధిలోను ప్రయాణికుల రద్దీ కొనసాగుతున్నది. మరో వైపు ఆటోలకు డిమాండ్ పెరిగింది. బస్టాండ్ లలో ఎంతసేపు బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు ఆటోలలో గమ్యస్థానాలకు చేసుకుంటున్నారు.

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని పరామర్శించిన ఎంపీ ఈటెల రాజేందర్

పటాన్ చెరు : హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ బుధవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసున్నారు. భగవంతుని కృపతో త్వరగా కోలుకొని ప్రజాసేవలోకి రావాలని ఆయన అభిలాషించారు.

శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంకు మూడు లక్షల విరాళం

నాగారం, ఏప్రిల్ 22:-(వాయిస్ టుడే): కీసర శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంకు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం వ్యవస్థాపన అధ్యక్షులు కీర్తిశేషులు పన్నాల ప్రభాకర్ రెడ్డి (పప్పు అన్న) జ్ఞాపకార్థం పన్నాల సుధాకర్ రెడ్డి, జ్యోతి, రాణి రెడ్డి, సోదరి సుజాత కీర్తిశేషులు సంజీవరెడ్డి కందకట్ల రాఘువాపురంలు ధ్వజస్తంభం తొడుగు కు సుమారు రూ 3,30,000-00 రూపాయలు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ అభివృద్ధికి ఇచ్చి వారి ఉదార భక్తి భవాని చాటుకున్నందుకున్నారు. శ్రీ సీతారామచంద్ర ఆలయ కమిటీ ద్వారా దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ చేసినటువంటి సేవలను మర్చిపోకుండా ఈ సేవలను కీసర గ్రామంలో విస్తరించి మా వంతు భక్తి భావంతో కీసర గ్రామాన్ని భక్తి భావం వైపు నడిపిస్తామని వారు పేర్కొన్నారు. కాగా మాకు సహకరించిన దాతలకు ఆ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ పేర్కొంది.

అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లలో ప్రజల ఇబ్బందులను వివరించి -- సిఎంసి కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన "కాట శ్రీనివాస్ గౌడ్"

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఈ రోజు సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ని కలిసి 271-అమీన్‌పూర్ మరియు 270-బీరంగూడ డివిజన్ల పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న ప్రధాన సమస్యలను వివరించారు. కాలనీలలో ముఖ్యంగా స్ట్రీట్ లైట్లు సక్రమంగా లేకపోవడం, డ్రైనేజ్ వ్యవస్థ దెబ్బతినడం, రహదారులు అధ్వానంగా మారడం వంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ ప్రధాన సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాల్సిందిగా కోరుతూ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలి

ముఖ్యమంత్రికి టియుజేఏసీ అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి లేఖ

సికింద్రాబాద్, ఏప్రిల్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): టీఎస్ఆర్టీసీ రోజుకు 90 లక్షల మందికి పైగా ప్రయాణికులకు సేవలందిస్తోందనీ, ఈ సేవలు బలహీనపడటం వల్ల విద్యార్థులు, మహిళలు, రోజువారీ కూలీలు, గ్రామీణ ప్రయాణికులు తీవ్రంగా నష్టపోతున్నారనీ, తక్షణమే టీఎస్ఆర్టీసీ యాజమాన్యం, సంఘాలు, ప్రభుత్వంతో త్రైపాక్షిక చర్చలు జరిపి పునరుద్ధరణ ప్రణాళిక రూపొందించాలనీ, ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని టియుజేఏసీ అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో, కోవిడ్ సమయంలో టీఎస్ఆర్టీసీ ఉద్యోగులు ముందు వరుసలో నిలిచారనీ, టీఎస్ఆర్టీసీని కాపాడటం అంటే తెలంగాణ జీవనాడిని, 45,000 కుటుంబాల జీవనోపాధిని కాపాడటమేనన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించి, సమ్మె విరమింప చేయాలి

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్...

సికింద్రాబాద్, ఏప్రిల్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే ఆమోదించి సమ్మె ను విరమింపచేయాలని మాజీమంత్రి, బి ఆర్ ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఐ డి హెచ్ కాలనీలో మీడియాతో మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోగా ఎలెక్ట్రికల్ బస్సులను తీసుకొచ్చి వారి ఉద్యోగానికి భద్రత లేకుండా చేస్తున్నారని విమర్శించారు. అవసరమైన శిక్షణ ఇచ్చి ఆర్టీసీ ఉద్యోగులనే ఎలెక్ట్రికల్ బస్సులలో నియమించాలని. అన్నారు. ఎలెక్ట్రికల్ బస్సులకు డ్రైవర్లు కండక్టర్లుగా ప్రయివేట్ వ్యక్తుల నియామకం, ఆర్టీసి డిపోలు, ఆస్తులను ప్రయివేట్ సంస్థలకు ఎలా ధారాదత్తం చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా నే ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె కు దిగారని మండిపడ్డారు. సమ్మె కారణంగా బస్సులు నడవక విద్యార్థులు, ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగులు, వ్యాపారులు, పేద ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని వివరించారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం అని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు మహిళలు ఎలా ప్రయాణం చేయాలో చెప్పాలని అన్నారు.

పేటెంట్స్‌తో బహుళ ప్రయోజనాలు

ఓయూ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ బి.సుధాకర్ రెడ్డి...

సికింద్రాబాద్ ఏప్రిల్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): పేటెంట్స్ ను సాధించడం వల్ల వ్యక్తిగతంగానే కాకుండా వ్యవస్థాపరంగా ను బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ఉస్మానియా యూనివర్సిటీ సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ 99 డే "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక"కార్యక్రమంలో భాగంగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్, యు జి సి అఫైర్స్ అండ్ డెవలప్మెంట్ డీన్ ల ఆధ్వర్యంలో " పేటెంట్స్ ఇన్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ " అనే అంశంపై

ఆర్ట్స్ కళాశాల లో బుధవారం వర్క్ షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పేటెంట్స్ అనేవి సైన్స్, ఇంజనీరింగ్, టెక్నాలజీ రంగాల్లో నే కాకుండా ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ విభాగాల్లో కూడా సాధించవచ్చునని వివరించారు. ఒక ఫ్యాకల్టీ మెంబర్ కు పేటెంట్ రావడం వల్ల వ్యక్తిగతంగా గుర్తింపుతో పాటు పదోన్నతులలో మార్పులు, ఆదాయం లభించడం, యూనివర్సిటీకి యుజిసి - న్యాకు గ్రేడులు, ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకులు పొందడం తో పాటు దేశ ప్రగతి కి కూడా పేటెంట్లు ఉపయోగపడతాయని ఆయన విశ్లేషించారు. ఓయూ సోషియాలజీ బి ఓ ఎస్ చైర్మన్ డాక్టర్ బీనవేణి రామ్ షెఫర్డ్ మాట్లాడుతూ పేటెంట్స్ ఇన్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ స్కోప్, టైప్స్ అండ్ ఫైలింగ్ ప్రొసీజర్ " అనే అంశంపై వివరించారు. ఓయు యూజీసీ అఫైర్స్ అండ్ డెవలప్మెంట్ డీన్ ప్రొఫెసర్ బి. లావణ్య మాట్లాడుతూ యూనివర్సిటీ కి మంచి ర్యాంకులు రావడంలో రీసెర్చ్ ప్రాజెక్టులు , పరిశోధనా పత్రాలతో పాటు పేటెంట్స్ కూడా ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
గురువారం 23 ఏప్రిల్ 2026

కార్మికులకు చర్చకు పిలిచి
డిమాండ్లు పరిష్కరించాలి

రాజ్యసభ సభ్యులు,
జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య...

ఆర్ కృష్ణయ్య కలిసి మద్దతు కోరిన ఆర్టీసీ జేఏసీ నాయకులు...

సమ్మెకు బీసీ సంఘం పూర్తి మద్దతు...

సికింద్రాబాద్, ఏప్రిల్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆర్టీసీ కార్మికుల సమ్మె వల్ల ప్రజా జీవితం స్తంభించిపోతుందని, బీదవర్గాలకు ఇబ్బంది ఎదురవుతుందని, ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా కార్మికులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య సూచించారు. ఈ మేరకు బుధవారం ఆర్టీసీ జేఏసీ నాయకులు బీసీ భవన్ లో ఆర్ కృష్ణయ్య ను కలిసి సమ్మెకు మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య కార్మికుల నిర్వహిస్తున్న సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ సమ్మె చేస్తున్న కార్మికుల డిమాండ్ లు న్యాయమైనవని, వారు కొత్త డిమాండ్ లు ఏమి కోరడం లేదని అన్నారు. ఎన్నికల వాగ్దానం ప్రకారం ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతున్నారని, సమస్యలపై దశలవారీగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ యాజమాన్యాల నుండి నేటి వరకు ఎలాంటి స్పందన రాలేదని ఈ కారణంగానే కార్మికులు సమ్మెకు వెళ్లారని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ వెంకన్న, థామస్ రెడ్డి, మౌలాన, కే యాదయ్య, ఎస్ సురేష్, బి యాదగిరి, అసంతయ్య, పర్లగొర్ల మోడీ రాందేవ్, రాజేందర్ పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలు విద్యా ప్రమాణాలు పాటించాలి

ఎమ్మెల్యే మల్లారెడ్డి

నాగారం, ఏప్రిల్ 22:-(వాయిస్ టుడే): ప్రైవేటు పాఠశాలలు విద్యా ప్రమాణాలు పాటించాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చేమకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీ పరిధిలో రాంపల్లి లోని విజ్ఞాన్ జ్యోతి హై స్కూల్ లో బుధవారం రాత్రి జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిగా కార్యక్రమాలను తిలకించి వారికి దిశా నిర్దేశం చేశారు. పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మాణం చేపట్టిన తరగతి గదులను ఆయన ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, నాయకులు, పాఠశాల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు పార్థివ దేహానికి నివాళులు

జనసేన నాయకుల పరామర్శ

కూకట్‌పల్లి; ఏప్రిల్ 22(వాయిస్ టుడే): జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తండ్రి, మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు పరమపదించిన దుఃఖవార్త రాష్ట్రవ్యాప్తంగా విషాదాన్ని నింపింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే జనసేన పార్టీ నాయకులు జూబ్లీ హిల్స్‌లోని వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్, మల్కాజ్‌గిరి కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్, నాయకులు కొల్లా శంకర్, పోలేబోయిన శ్రీనివాస్ తదితరులు కలిసి నాదెండ్ల మనోహర్ ను ఓదార్చుతూ మనోధైర్యం కల్పించారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు రాష్ట్ర రాజకీయాలలో విశిష్ట స్థానం సంపాదించారని, ప్రజాసేవలో ఆయన చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కొనియాడా రు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. భాస్కరరావు సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని భావోద్వేగంగా గుర్తుచేసుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ఈ దుఃఖ సమయంలో ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. చివరిగా, అన్ని జనసేన నాయకులు కలిసి భాస్కరరావు పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సిఎస్ఆర్ స్కాలర్షిప్స్

ప్రారంభించిన ఐటీ శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు

సికింద్రాబాద్, ఏప్రిల్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): విజయం సాధించగల సామర్థ్యం ఉండి తమ చదువులను కొనసాగించడానికి ఆర్థిక సహాయం అవసరమైన విద్యార్థులకు మద్దతు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సిఎస్ఆర్ స్కాలర్షిప్స్ కార్యక్రమాన్ని కొనసాగిస్తుంది. ఈ మేరకు బుధవారం ఆర్టిసి కళాభవన్లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యొక్క సిఎస్ఆర్ స్కాలర్షిప్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు ఆవిష్కరణల ఆధారిత రంగాలలో తెలంగాణ పురోగమిస్తున్న తరుణంలో పురోగతికి తోడ్పడే విద్యా పునాధుని బలోపేతం చేయడం కూడా ముఖ్యమన్నారు. ఇటువంటి ప్రయత్నాలు రాష్ట్రం యొక్క విస్తృత అభివృద్ధి ప్రయాణంలో ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనేలా చేయడం ద్వారా సమ్మిళిత అభివృద్ధికి పరిస్థితులు కల్పించడంలో సహాయపడతాయన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ ఇండియా ఆపరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆషర్, రిటైల్ హెడ్ సిరాజ్, జోనల్ హెడ్ షరీజ్ లు మాట్లాడుతూ.. సంస్థ ప్రకటించిన 200 కోట్ల సిఎస్ఆర్ నిధులు కేటాయింపులో భాగంగా తెలంగాణలోని 550 మంది విద్యార్థులకు 2026 27 సంవత్సరానికి గాను 4.55 కోట్ల విలువైన స్కాలర్షిప్లను పంపిణీ చేస్తుందన్నారు. ఈ సంస్థకు ఉన్న దీర్ఘకాలిక దృష్టి ద్వారా ఇప్పటికే 18 లక్షల మందికి ప్రయోజనం చేకూర్చిందని గత కొన్నేళ్లుగా 1.15 లక్షల మందికి పైగా విద్యార్థులకు 100 కోట్లకు పైగా స్కాలర్షిప్ సహాయం అందించిందని దేశవ్యాప్తంగా 33000 మంది బాలిక విద్యార్థులకు స్కాలర్షిప్లను కేటాయించిందన్నారు. సంస్థ లక్ష మందికి పైగా విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో ఈ నెట్వర్క్ ను 2500 కేంద్రాలకు విస్తరించాలని యోచిస్తోందనీ చెప్పారు. ఆరోగ్యం మహిళా సాధికారత విద్యా పర్యావరణ రంగాల్లో ఈ సంస్థ చేపట్టిన విస్తృత సిఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా థనల్, ప్రతం వంటి సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకొని ఈ కార్యక్రమాలను అమలు చేస్తుందనీ చెప్పారు. హైదరాబాద్లోని తెలంగాణ స్కాలర్షిప్ కార్యక్రమం తో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రాంతీయ మార్కెట్లో విద్యపై దృష్టి సాధించి తమ సిఎస్ఆర్ ప్రయత్నాలను బలోపేతం చేస్తున్న ఉందని విద్యార్థులకు నిర్మాణాత్మక స్థిరమైన మద్దతును అందిస్తోందన్నారు.

ట్రాఫిక్ సమస్యలపై ఆందోళన

- ఏసీపీకి మాధవరం కాంతారావు వినతి

కూకట్‌పల్లి, ఏప్రిల్ 22(వాయిస్ టుడే): నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలపై ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా కూకట్‌పల్లి పరిధిలోని మూసాపేట్ వై జంక్షన్ నుంచి మియాపూర్ వరకు ట్రావెల్స్ బస్సుల రద్దీ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరుతూ బుధవారం భారతీయ జనతా పార్టీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు పార్టీ శ్రేణులతో కలిసి కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాధవరం కాంతారావు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రభుత్వం ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు వంటి మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నప్పటికీ, ప్రజలకు ఇంకా ట్రాఫిక్ ఫ్రీ ప్రయాణం అందని ద్రాక్షగానే మిగిలిందని అన్నారు. దీనికి తోడు ట్రావెల్స్ బస్సుల అనియంత్రిత రాకపోకలు పరిస్థితిని మరింత విషమం చేస్తున్నాయని విమర్శించారు. ప్రత్యేకంగా మూసాపేట్ వై జంక్షన్ నుంచి మియాపూర్ వరకు ట్రావెల్స్ బస్సుల వల్ల ఏర్పడుతున్న రద్దీని ప్రస్తావిస్తూ నగరంలోకి ట్రావెల్స్ బస్సులను నిర్దిష్ట సమయాల్లో మాత్రమే అనుమతించాలి, ట్రాఫిక్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి, అత్యవసర సేవలు (అంబులెన్స్, ఫైర్ సర్వీసులు) నిరాటంకంగా సాగేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ వినతిపత్రానికి కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ సానుకూలంగా స్పందించినట్లు కాంతారావు తెలిపారు. త్వరలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి దేశబత్తుల సుధరవి, వినోద్ గౌడ్, డాక్టర్ వంశీ, సుధ, గురు ప్రసాద్, నర్వ పవన్, తోట రమేష్, రేపన్ రాజు, సూరి బాబు, రవి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ప్రజల కోసం ట్రాఫిక్ సమస్యలపై పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని రాష్ట్ర గవర్నర్‌కు విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 22: గో మాతను జాతీయ ప్రాణిగా ప్రకటించి సంరక్షించాలని కాచిగూడకు చెందిన లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం బుధవారం రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాఫ్ శుక్లాను రాజ్ భవన్ లో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లవ్ ఫర్ కౌ ఫౌండేషన్, గోవత్స ఫౌండేషన్ ల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఫౌండేషన్ ప్రతినిధులు రిథేష్ జాగీర్దార్, తరుణ్ మెహతా, నరేష్ పరేఖ్, మురళీ మనోహర్ పాలోడ్, బద్రివిశాల్ లోయా తదితరులు గవర్నర్ కు వివరించారు. గోవత్స ఫౌండేషన్ ద్వారా గడిచిన 14 సంవత్సరాలలో 22 గోశాలలకు దాదాపు రూ.19 కోట్ల పశు గ్రాసాన్ని విరాళంగా అందించామని వారు తెలిపారు. అనంతరం లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ప్రతిమను గవర్నర్ కు అందజేసి ఘనంగా సత్కరించి అభినందించారు. గోవుల సంరక్షణ కోసం చేపడుతున్న సేవలు అభినందనీయమని గవర్నర్ శివ్ ప్రతాఫ్ శుక్లా అన్నారు.

ప్రధానమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు ఖండనీయము

- మూసాపేట్ చౌరస్తాలో బీజేపీ నిరసన

కూకట్ పల్లి : ఏప్రిల్ 22(వాయిస్ టుడే): భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులు పరస్పరం గౌరవం, మర్యాదతో వ్యవహరించడం అత్యంత ముఖ్యమని భారతీయ జనతా పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బీజేపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రధానమంత్రి వంటి అత్యున్నత పదవిలో ఉన్న నాయకుడిని వ్యక్తిగతంగా దూషిస్తూ "టెర్రరిస్ట్" అని సంబోధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు. మూసాపేట్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మూసాపేట్ మాజీ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ గారు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ప్రతిష్టను పెంచిన నాయకుడిగా ఆయనను అభివర్ణించారు. అలాంటి నాయకుడిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని, ఇది రాజకీయ సంస్కృతికి మచ్చతెచ్చే చర్య అని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పని చేస్తున్న నాయకులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం వల్ల ప్రజల్లో అపోహలు సృష్టించబడతాయని, ఇటువంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తమ అసహనాన్ని బయటపెడుతోందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే అయినప్పటికీ, అవి వ్యక్తిగత స్థాయికి దిగి దూషణలుగా మారకూడదని సూచించారు.

భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాల ముందు భారత్ గౌరవాన్ని నిలబెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. అలాంటి సమయంలో ప్రతిపక్ష నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రధానమంత్రి గారిపై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చూడాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పిట్ల మనోహర్, మల్లేష్ గౌడ్, ఐలయ్య, మహిళా మోర్చా అధ్యక్షులు జానకి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, రవి గౌడ్, డి. శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ చారి, రాజేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చక్రధర్, క్రాంతి, సంతోష్ , బైండ్ల రవి, రాజేశ్వరి గారు, రాధిక, బాలమణి, జ్యోతి , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..

"హైకోర్టు తీర్పుపై హర్షం.. కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసిన ఎంపీ వద్దిరాజు"

హైదరాబాద్:లి కాళేశ్వరం బహుళ దశ సాగునీటి పథకానికి సంబంధించి జస్టిస్ పీ.సీ.ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై హైకోర్టు వెలువరించిన తీర్పు పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు పుష్పగుచ్ఛం అందజేసి మిఠాయి తినిపించారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన ఎంపీ రవిచంద్ర, ఈ తీర్పు పట్ల తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. అనంతరం మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్యేలు కే.పీ.వివేకానంద, కాలేరు వెంకటేష్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎంపీ మాలోతు కవిత, నాయకులు అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి, చిరుమళ్ల రాకేష్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కోతి కిశోర్ గౌడ్, తుంగబాలు, బోయిండ్ల విద్యాసాగర్, డాక్టర్ కురవ విజయ్ కుమార్ తదితరులకు మిఠాయిలు పంచుతూ తన ఆనందాన్ని పంచుకున్నారు. హైకోర్టు తీర్పు పట్ల బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

తొర్రూరు, ఏప్రిల్ 22 వాయిస్ టుడే : ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని తొర్రూరు ఆర్టీసీ జేఏసీ చైర్మన్ జిలుకర యాదగిరి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో కార్మికుల సమ్మె కొనసాగింది. ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో మంగళవారం అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు. దీంతో బస్ డిపోలో ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. డిపో వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సమ్మె ప్రభావంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించారు. కార్మికుల సమ్మెతో తొర్రూరులో 93 బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. తమ సమస్యలు పరిష్కరించాలంటూ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదుట బుధవారం తెల్లవారుజాము నుంచి ఆందోళన చేపట్టారు. తొర్రూరు డిపోలో 51 ఆర్టీసీ, 43 అద్దె బస్సులు ఉండగా 93 బస్సులు డిపోకే పరిమితం కాగా.. కేవలం ఒక అద్దె బస్సు మాత్రమే నడిచింది.

సందెట్లో సడేమియాలాగా ప్రైవేటు వాహనదారులు ప్రయాణికుల నుంచి ఇష్టాను రీతిలో చార్జీలు వసూలు చేశారు. ఆర్టీసీ జేఏసీ సమ్మెకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు మద్దతు తెలిపారు. ఆర్టీసీ జేఏసీ చైర్మన్ జిలుకర యాదగిరి మాట్లాడుతూ... ప్రభుత్వం ఇప్పటికైనా సమ్మెపై జోక్యం చేసుకోవాలని, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన ప్రక్రియ ఇప్పటికైనా మొదలు పెట్టాలన్నారు. కాలయాపన కోసమే విలీన కమిటీ వేశారని, నష్టాల్లో ఉన్న మెట్రోను ప్రభుత్వపరం చేయాలని చూస్తున్నారని, ఆర్టీసీని మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేకపోతే.. మూసీ అభివృద్ధి ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. ఎలక్ట్రికల్ బస్సులతో ఆర్టీసీ ఆస్తులను ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచన చేస్తున్నారన్నారు. ఆర్టీసీని హైదరాబాద్ లో లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారని, ఆర్టీసీ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది కూడా సమ్మెలో పాల్గొనాలని, ఆర్టీసీ సమ్మె న్యాయబద్ధమైందని తెలిపారు.

హిందూసమ్మేళనం కరపత్రిక ఆవిష్కరణ

తొర్రూరు, ఏప్రిల్ 22 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణంలో జరిగే హిందూ సమ్మేళనం ను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి అధ్యక్షతన కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమితి సభ్యులు తమ్మెర లక్ష్మీ నరసింహారావు తదితరులు మాట్లాడుతూ దేశానికి హిందూ ధర్మం హిందూ సంస్కృతి ఐక్యతను తెలియజేసేందుకు ఈ యొక్క హిందూ సమ్మేళనమును రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని ఇందులో భాగంగా తొర్రూర్ పట్టణంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేశామన్నారు. హిందూ సంస్కృతి సాంప్రదాయ పరిరక్షణకు ఏకమవ్వాల్సినసమయం ఏర్పడిందన్నారు. హిందూ మతం కాదని హిందూ ధర్మం అని అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హిందూ సమాజం పట్ల గౌరవభావం స్వధర్మం పట్ల అంకితభావం సేవ గుణాలను వికసింప చేయడమే లక్ష్యంగా ఈ సమ్మేళనం జరుగుతుందని డివిజన్ వ్యాప్తంగా ఉన్న హిందు బంధువులందరూ అధిక సంఖ్యలో వేలాదిగా పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ యొక్క హిందూ ధర్మ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ సద్గురు మహాదేవ్ స్వామీజీ, ప్రధాన వక్తగా మాదిరాజు రత్నాకర్ , ఒక ప్రముఖ మహిళా వక్త హాజరుకానున్నారు. ఈ హిందూ సమ్మేళన ఆహ్వాన కరపత్ర ఆవిష్కరణ లో ఈ కార్యక్రమంలో గుజరాతి శివకుమార్, అనుమాండ్ల మోహన్ రెడ్డి, మచ్చ సురేష్ చలువాది సత్యనారాయణ, మాశెట్టి రమేష్ కొనుగంటి కృపాకర్ రాజు,ఇమ్మడి రాంబాబు ,ప్రొద్దుటూరు రుద్రదేవ్,నాళ్ల కృష్ణమూర్తి వీరభద్రరావు సంతోష్ శర్మ , రమేష్ శర్మ,ధరావత్ కిషన్ నాయక్ తూర్పాటి వెంకటేశ్వర్లు, దారం కుమారస్వామి పేర్ల ముత్తయ్య, వీరస్వామి, బోనగిరి పాండురంగ, రేవూరి శ్రీనివాస్ కుందూరు గీతారెడ్డి తమ్మెర శారద, జమున,అన్నపూర్ణ, ప్రసూన, సుందర సత్సంగ్, వికాస తరంగిణి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ ఘనంగా ఉద్యోగ విరమణ కార్యక్రమం

చేవెళ్ల, ఏప్రిల్ 22(వాయిస్ టుడే)శంకర్ పల్లి మండల విద్యాధికారి ఉద్యోగ విరమణ కార్యక్రమం బద్దం సురేందర్ రెడ్డి గార్డెన్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ , స్థానిక శాసన సభ్యుడు కాలే యా దయ్య మరియు జిల్లా విద్యాధికారి సుశింద్ర రావు హాజరయ్యారు. శంకర్ పల్లి మండలంలో 2015 జులై 10 న జన్వాడ గజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులుగా పదవి బాధ్యతలు చేపట్టి, మండల విధాధికారి గా అదనపు బాధ్యతలు చేపట్టి సుదీర్ఘంగా అధికార విధులు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. స్థానిక శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ మండల విద్యాధికారి అక్బర్ ఎస్ గి టి గా 1989 సెలెక్ట్ అయి నేటికీ 41 సంవత్సరాలు పూర్తి చేశారని కొనియాడారు. జిల్లా విద్యాధికారి శుశింద్ర రావు మాట్లాడుతూ అక్బర్ పదవి విరమణ తర్వాత తన శేష జీవితం సుఖంగా-ఆరోగ్యంగా ఉండాలని, పదవి విరమణ శుభాకాంక్షలు తెలియచేశారు.

మండల టి ఆర్ ఎస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్ పి పి చిన్న నర్సింలు, మాజీ సర్పంచ్ పొడుగు, శ్రీను పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎమ్ ఈ లు బాలానగర్ ఎమ్ ఈ ఓ హరిశచ్చందర్ నాయక్, కొత్తూరు విద్యాధికారి వెంకట్ రెడ్డి,మాజీ మండల విద్యాధికారులు వెంకటయ్య, విజయ్ కుమార్, రావుల పల్లి కళాన్ గజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు జయ సింహా రెడ్డి

,అమ్మాపూర్ ప్రధాన ఉపాధ్యాయులు రేణుకా , ఎల్ ఎఫ్ ఎల్ ప్రధాన ఉపాధ్యాయులు అరుణ్ సార్, ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పోచన్న, టి పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, సి పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్. డి. తాహేర్ అలి, చేవెళ్ల పి ఆర్ టి యు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి దయానంద్, రాజా శేఖర్, శేరిలింగంపల్లి పి ఆర్ టి యు అధ్యక్షులు హన్మంత్,ఆపస్ మండల అధ్యక్షులు ఎమ్.

శ్రీనివాస్,విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీశైలం, అశ్రాఫ్, వెంకటయ్య, మండల, జిల్లా వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియా, ప్రమోదిని, అర్చన, లలిత,రాము శర్మ, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వ్యాఖ్యతలు ఆశీర్వాదం మొదలగు వారు పాల్గొన్నారు.

డి.ఆర్.ఎస్. సీబీఎస్ఈ 10వ తరగతి టాపర్లకు సత్కారం

హైదరాబాద్, ఏప్రిల్ 22: విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునేలా భవిష్యత్తులో మరింత మెరుగ్గా రాణించాలని డి.ఆర్.ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐ. వేణుగోపాల్ ప్రేరేపించారు. హైదరాబాద్ నగర శివార్లలోని గుండ్ల పోచంపల్లి లో డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ క్యాంపస్ లో బుధవారం డి.ఆర్.ఎస్ సీబీఎస్ఈ 10వ తరగతి టాపర్ల అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా డి.ఆర్.ఎస్ సీబీఎస్ఈ 10వ తరగతి టాపర్ల అసాధారణమైన 98.4% మార్కులతో స్కూల్ టాపర్‌గామారియు సబ్జెక్టు టాపర్ గా నిలిచిన బి. జతిన్ రెడ్డి, 97.6% మార్కులను సాధించిన రెండవ టాపర్ నైనికా ఎస్, 95.4% మార్కులతో సంయుక్తంగా మూడవ టాపర్ స్థానాన్ని సాధించిన కె. హిమానీష్ మరియు కెల్వినా టి, గణితశాస్త్రంలో 95 మార్కులతో సబ్జెక్ట్ టాపర్‌గా నిలిచినా అక్షాంత్ కె, ఐటీలో వందకు వంద మార్కులు సాధించిన బి. వెంకట కృష్ణ, ఎ. దీత్య రెడ్డి లను స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఐ. వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులను వారి అద్భుతమైన విజయానికి అభినందించి, భవిష్యత్తులో వారి విద్యాభ్యాసంలో మరింత కష్టపడి పనిచేయాలని ప్రోత్సహించారు. విద్య తోపాటు స్కిల్ మరియు సెల్ఫ్ డెవలప్మెంట్ నేర్చుకొని దేశానికి బాధ్యతాయుతమైన, ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగడానికి కృషి చేయాలని ఆయన సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ సీబీఎస్ఈ కో ఆర్డినేటర్ మేరీ తనూజ, హెచ్.ఓ.డి బోర్డింగ్ రాజేందర్ ప్రసాద్, టీచర్స్ లు పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం సాధ్యం

తొర్రూరు, ఏప్రిల్ 22 వాయిస్ టుడే : పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని నాంచారి మడూరు సర్పంచ్ బంగారు రమేష్ తెలిపారు. మండలంలోని నాంచారి మడూరు గ్రామ అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పోషణ్ మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోషణ పక్వాడా కార్యక్రమ ప్రత్యేకతను అంగన్వాడి సిబ్బంది వివరించారు.

సర్పంచ్ మాట్లాడుతూ.. గర్భిణులు, చిన్నారులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రంలో లభించే పౌష్టికా హారాన్ని తీసుకోవాలని సూచించారు. రక్తహీనతతో బాధపడే పిల్లలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆ సమస్యను సులభంగా అధిగమించవచ్చన్నారు. అంగన్వాడీ కేంద్రంలో కోడిగుడ్లు, బాలామృతం, పాలు, పప్పులు, ఇతర పోషకాహారం చిన్నారులు బాలింతలు, గర్భిణులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు మాధవి, అంగన్వాడీ టీచర్లు ఎం. విజయలక్ష్మి, బి. యాకలక్ష్మి, పి. శోభారాణి, నీరజ, సనికినేని స్వరూప తదితరులు పాల్గొన్నారు.

మహిళా అవార్డును అందుకున్న ఘంసి

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : శ్రీ హేమ స్వచ్ఛంద సంస్థ తెలుగు కీర్తి స్టార్ మహిళ అవార్డును లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం గ్రామం కు చెందిన మాలోత్ ఘంసి అందుకున్నారు. ఖమ్మం నందు జరిగిన శ్రీ హేమ స్వచ్ఛంద సంస్థ పదవ వార్షికోత్సవ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు హేమ చేతుల మీదుగా ఘంసి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఘంసి మాట్లాడుతూ తనకు అవార్డు అందించిన శ్రీ హేమ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు హేమకు కృతజ్ఞతలు తెలిపారు.

రూ. 1.29 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

జాఫ్రాపూర్ గ్రామంలో రూ.63.5 లక్షలతో సరస్వతి డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన.

సంగేంపేట గ్రామంలో రూ.66.4 లక్షలతో చెరువు తూము అలుగు మరమ్మత్తులకు శంకుస్థాపన

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 22: సొన్ మండలం జాఫ్రాపూర్ గ్రామంలో రూ.63.5 లక్షలతో సరస్వతి డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పునరుద్ధరణ నిర్మాణ పనులకు, సంగేంపేట గ్రామంలో రూ.66.4 లక్షలతో చెరువు తూము అలుగు మరమ్మత్తుల పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ మరమ్మత్తుల పనులు పూర్తయితే రైతులకు మేలు చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, సరికేల గంగన్న, మాజీ ఎంపీపీ హరీష్ రెడ్డి, సర్పంచ్ లు రాజు రెడ్డి, మారీ విలాస్, మల్లేష్, నరేష్,నర్సారెడ్డి, నర్సారెడ్డి, రాజేశ్వర్, భూమా రెడ్డి, ప్రశాంత్, గంగారెడ్డి, మక్కన్న, తో పాటు విడిసి సభ్యులు, గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

"సమిష్టి కృషితోనే విజయ శిఖరాలు"

ఎల్ఐసి ఆఫ్ ఇండియా హైదరాబాద్ సీనియర్ డివిజినల్ మేనేజర్ సంధ్యారాణి

జడ్చర్ల, ఏప్రిల్ 22 : ఏజెంట్లు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, సిబ్బంది సమిష్టి కృషితో విజయ శిఖరాలను అవలీలగా అధిరోహించడం సాధ్యమవుతుందని ఎల్ఐసి ఆఫ్ ఇండియా హైదరాబాద్ డివిజన్ సీనియర్ డివిజినల్ మేనేజర్ సంధ్యారాణి అన్నారు . అదే జడ్చర్ల బ్రాంచ్ ఎన్ ఓ పి బడ్జెట్ సాధనకు మూల కారణమని ఆమె అన్నారు. బుధవారం జడ్చర్ల ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలోని ఏటిసి హాల్ లో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎల్. శంకర్ ఆధ్వర్యంలో బ్రాంచ్ ఎన్ఓపి వార్షిక బడ్జెట్ సాధన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ డివిజన్ సీనియర్ డివిజినల్ మేనేజర్ సంధ్యారాణి, డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ ఎం. ప్రసాద్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎస్ డి ఎం సంధ్యారాణి మాట్లాడుతూ జడ్చర్ల బ్రాంచ్ లక్ష్య సాధనలో చూపిన కృషి అభినందనీయం అని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే టీమ్ స్పిరిట్‌తో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ కస్టమర్ సేవలో నిబద్ధతతో పనిచేస్తే సంస్థ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీమా సేవలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లియా మేనేజర్ రవిశంకర్, డివిజన్ సేల్స్ మేనేజర్ రవీందర్, బ్రాంచ్ ఎబిఎం సేల్స్ రవీందర్ తోపాటు డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, ఏజెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏజెంట్లను సన్మానించారు.

గన్నవరం బస్టాప్‌లలో బస్సులు ఆగకపోవడంపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సీరియస్

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం శాంతి థియేటర్ సమీపంలో బస్సు షెల్టర్ లేకపోవడం, అలాగే బస్సులు నిర్దిష్ట బస్టాప్‌లలో ఆగకపోవడం వల్ల ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తక్షణమే స్పందించారు. ఇటీవల వచ్చిన వార్త కథనాలను పరిగణనలోకి తీసుకున్న ఆయన, అన్ని బస్టాప్‌లలో బస్సులు తప్పనిసరిగా ఆగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గన్నవరం డిపో మేనేజర్ శివాజీ ప్రతిరోజు డ్రైవర్లు, కండక్టర్లకు గేట్ మీటింగ్‌లు నిర్వహిస్తూ ప్రతి బస్టాప్‌లో బస్సులు ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవాలని, వారు కోరిన స్టాప్‌లలో దింపాలని, ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఫిర్యాదులు వచ్చిన డ్రైవర్లు, కండక్టర్లను ప్రత్యేక శిక్షణకు పంపిస్తూ, అవసరమైతే వ్యక్తిగతంగా పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రతిరోజు రూట్లలో పర్యటిస్తూ అన్ని స్టేజీలలో బస్సులు ఆగేలా పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు డిపో మేనేజర్ శివాజీ వెల్లడించారు. ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

ఈర్ష్యా ద్వేషాలకు తావులేని ఏకైక పవిత్ర వృత్తి ఉపాధ్యాయ వృత్తి

ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): సమాజంలో ఈర్ష్యా ద్వేషాలకు తావులేని అత్యంత పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ విద్య ఉపాధ్యాయురాలిగా 43 ఏళ్ల పాటు విశేష సేవలందించిన గుత్తా కృష్ణప్రియ పదవీ విరమణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి యార్లగడ్డ వెంకట్రావుతో పాటు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు ముఖ్య అతిథులుగా హాజరై కృష్ణప్రియను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ విద్యార్థులు తమ బిడ్డల కంటే ఉన్నత స్థాయికి ఎదిగినా ఎంతో సంతోషిస్తారని, అటువంటి నిస్వార్థమైన గుణం కేవలం గురువులకు మాత్రమే ఉంటుందని కొనియాడారు. 1985లో విధుల్లో చేరిన కృష్ణప్రియ ఎంతో మంది విద్యార్థులను క్రమశిక్షణ గల పౌరులుగా, ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తీర్చిదిద్దడం అభినందనీయ మన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను మార్చిన ఘనత పీవీ నరసింహారావు తెచ్చిన సంస్కరణలకే దక్కుతుందని, ఆ తర్వాత చంద్రబాబు నాయుడు ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని గుర్తుచేశారు.రానున్న కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), క్వాంటం కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలలో అద్భుతమైన అవకాశాలు ఉంటాయని, విద్యార్థులు ఈ విభాగాలపై దృష్టి సారించి తమ లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు

మొయినాబాద్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చేవెళ్ల శాసనసభ్యుడు కాలే యాదయ్య

చేవెళ్ల....ఏప్రిల్ 22(వాయిస్ టుడే) మొయినాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పలు పనులకు శంకుస్థాపన చేశారు.మోత్కుపల్లి గ్రామంలో ?10 లక్షల నిధులతో సీసీ రోడ్డు, 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్ల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు.బాకారం జాగీర్ గ్రామంలో 40 లక్షల నిధులతో సీసీ రోడ్డు, 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్ల పనులకు శంకుస్థాపన చేశారు.

ఖాసీంబోలి గ్రామంలో 30 లక్షల నిధులతో సీసీ రోడ్డు, 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్ల పనులకు శంకుస్థాపన చేశారు.నక్కలపల్లి గ్రామంలో 50 లక్షల నిధులతో సీసీ రోడ్డు, 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్ల పనులకు శంకుస్థాపన చేశారు.కనకమామిడి గ్రామంలో 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు, 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్ల పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాలే యాదయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, మౌలిక వసతుల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.ఈ రోజు మొయినాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నాం. గ్రామాల్లో సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలనే ఉద్దేశంతో ఈ పనులను ప్రారంభిస్తున్నాం. మంచి రహదారులు ఉంటే రవాణా సౌకర్యం మెరుగుపడుతుందనీ, గ్రామ అభివృద్ధికి దోహదపడుతుంది అని అన్నారు. మీరు ఇచ్చిన ఆశీస్సులు, నాపై ఉంచిన నమ్మకంతోనే ఈ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ముందుముందు కూడా ఇదే విధంగా మరిన్ని అభివృద్ధి పనులు మీ గ్రామాలకు తీసుకురావడానికి నేను కట్టుబడి ఉన్నాను. మనందరం కలిసి మన గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అర్టిసి కార్మిక సంఘాలతో జరిగిన చర్చలు విఫలమవడం రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనం

బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 22: నిర్మల్ జిల్లా కేంద్రంలో RTC ఉద్యోగులు వారి సమస్యలపై తలపెట్టిన సమ్మెకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ సంఘీభావం తెలిపారు. ప్రజలకు సేవలు అందించే సంస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం , ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైంది అని అన్నారు. RTC కార్మికుల పట్ల కేవలం ఈ ప్రభుత్వ మే కాదు గత ప్రభుత్వం కూడా కక్ష కట్టిందని అన్నారు. గత ప్రభుత్వంలో కూడా 52 రోజులు RTC కార్మికులు సమ్మెకు దిగిన విషయం గుర్తుచేశారు., కేవలం వాళ్లు మాత్రమే కాదు వాళ్ళ కుటుంబాలు సైతం రోడ్ల పైకి వచ్చిన ఘటనలు జరిగాయన్నారు. సమస్యలు పరిష్కరిస్తామని గత ప్రభుత్వం అక్టోబర్ 30 న APPOINTED DAYగా ప్రకటించి విలీనం చేయకుండా నమ్మించి మోసం చేశారన్నారు. ఈ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చాక RTCని ప్రభుత్వంలో విలీనం చేస్తాం, వాళ్ల సమస్యలు పరిష్కరిస్తాం అని మళ్లీ అదే బాటలో నడుస్తుందని అన్నారు. "ప్రజల రథం ప్రగతికి పదం అనేది తీ్ మోటో", అని ఈ రోజు ఆ రథాలు ఆగిపోయాయన్నారు , ప్రగతి అనేది కేవలం పేపర్ పైన మాత్రమే ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే RTC ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఇందులో

1. ఆర్టీసీని ప్రభుత్వం లో విలీనం చేయాలి.
2. ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనాలు కల్పించాలి.
3. పెండింగ్ డీఏ (DA) & బకాయిలు చెల్లించాలి.
4. ్రాఖీ, జజూ బకాయిలు చెల్లించాలి.
5. కార్మిక సంఘ ఎన్నికలు నిర్వహించాలి.
6. రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలు కల్పించాలి.
7. ఉద్యోగ భద్రతతో పాటు కొత్త నియామకాలు చేపట్టాలని, వారి న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, పట్టణ కౌన్సిలర్ జింక సూరి, గంజి రాజు, ఒడిసెల అర్జున్, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమికి బుద్ధి చెప్పే విధంగా కూటమి నిరసన జయప్రదం చేద్దాం..

కానూరు శేషు మాధవి

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే) : ఈనెల 24వ తేదీన కూటమి నాయకులతో కలిసి ఇండియా కూటమిపై బిజెపి రాష్ట్ర నాయకులు మాధవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర మహిళా కార్యదర్శి కానూరు శేషు మాధవి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్, జనసేన కృష్ణాజిల్లా సంయుక్త కార్యదర్శి చిమట రవి వర్మ, బిజెపి నాయకులు కురుమద్దాలి ఫణి కుమార్, టిడిపి గన్నవరం మండలం మహిళ నాయకురాలు మేడేపల్లి రమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర మహిళా కార్యదర్శి కానూరు శేషు మాధవి మాట్లాడుతూ.. దేశంలోనే 33% మహిళా రిజర్వేషన్ అమలులో ఉందని, కూటమి ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి పెద్దపీట వేసిందన్నారు. లోక్సభలో నారీశక్తి వందన్ బిల్లుకు ఇండియా కూటమి వ్యతిరేకించడం మంచి పద్ధతి కాదన్నారు. లోక్సభలో మహిళా బిల్లు పాస్ అయితే ఇండియా కూటమి చేసే దందాలు, స్కాములు కొనసాగవని, ఇండియా కూటమి నారీశక్తి వందన్ బిల్లుకు వ్యతిరేకించిందన్నారు. ఇండియా కూటమికి బుద్ధి చెప్పే విధంగా ఈనెల 24న భారీ నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయం నుండి ఇందిరాగాంధీ స్టేడియం వరకు ఇండియా కూటమి పై నిరసన ర్యాలీ జరుగుతుందన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు మాధవ్ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన ఎన్టీఆర్ కృష్ణ గుంటూరు ఏలూరు జిల్లాలోని కూటమి నాయకులు పాల్గొని ఇండియా కూటమికి బుద్ధి వచ్చే విధంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఘనంగా ఇక్రా పాఠశాల వార్షికోత్సవం

ముఖ్య అతిథులుగ హైదరాబాద్ ఎమ్మెస్ పాఠశాల డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మన్

మక్తల్ ఏప్రిల్ 22 వాయిస్ టుడే ప్రతినిధి: పాఠశాల వార్షికోత్సవ ఆహ్వానానికి విచ్చేసిన ముఖ్య అతిథి మౌలానా బా నయిమ్ సాబ్ మాట్లాడుతూ గౌరవనీయులైన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మరియు నా ప్రియమైన విద్యార్థులారా... ఈ సంతోషకరమైన సందర్భంలో, మీ పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ వేదికపై నిలబడి మీ అందరితో నా భావాలను పంచుకోవడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. మొదటగా, ఈ పాఠశాల విద్యా రంగంలో సాధించిన విజయాలను చూసి నాకు చాలా సంతోషంగా ఉంది. విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల కృషి, మరియు తల్లిదండ్రుల సహకారం కలిసి ఈ విజయాలకు మూలకారణం అని తన ప్రసంగాన్ని ముగించారు.

అలాగే ఎమ్మెస్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మొ అజం మాట్లాడుతూ.. ప్రియమైన విద్యార్థులారా, మీరు ఈ దేశ భవిష్యత్తు. కష్టపడి చదవడం, మంచి విలువలను అలవరచుకోవడం, మరియు మీ లక్ష్యాలను సాధించడానికి నిరంతరం శ్రమించడం చాలా ముఖ్యం. విజయం ఒక్క రోజులో రాదు, అది క్రమంగా కృషితోనే సాధ్యమవుతుంది. ఎమ్మెస్ పాఠశాల మరో డైరెక్టర్ అన్వర్ అహ్మద్ గారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులారా, మీరు విద్యార్థుల జీవితాల్లో మార్గదర్శకులు. మీ అంకితభావం, సహనం, మరియు ప్రేమ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తాయి. అలాగే మా ఎమ్మెస్ పాఠశాల నుండి మీకు మంచి ట్రైనింగ్ ఇస్తామని హామీ ఇచ్చారు, మీ సేవలకు నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులారా, పిల్లల అభివృద్ధిలో మీ పాత్ర ఎంతో ముఖ్యమైనది. ప్రతిరోజూ మీరు మీ పిల్లతో మొబైల్ ఫోన్ లేకుండా పదిహేను నిముషాలు కేటాయించి వారితో సన్నిహితంగా మాట్లాడాలి, మీరు వారికి మంచి మార్గదర్శకులుగా ఉండి, వారి కలలను నెరవేర్చేందుకు ప్రోత్సహించాలి. చివరగా ముఖ్య అతిగా పాల్గొన్న మక్తల్ మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హన్మంతు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు. ఈ పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు. తదనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఉపన్యాసాలు ఎంతో ఘనంగా ఉత్సాహభరితంగా జరిగాయి. అలాగే పాఠశాలలో నూతనంగా చేరిన ముప్పై మంది విద్యార్థులకు వెల్కం కిట్ ను పాఠశాల కరస్పాండెంట్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమం లో ఇక్రా ఇంగ్లీష్ పాఠశాల కరెస్పాండంట్ అబ్దుల్ రవుఫ్ వార్షికోత్సవం కు వచ్చిన ఆహ్వానితులను శాలువా తో సన్మానం చేసి మెమంటో ను అందజేశారు.

ఇట్టి కార్యక్రమంలో మౌలానా అబ్దుల్ ఖవి, మౌలానా అబ్దుల్ హాఫిజ్ అబ్దుల్ నసీర్ కౌన్సిలర్ రహీం పటేల్ మార్కెట్ డైరెక్టర్ ఫయాజ్ అబ్దుల్ రెహమాన్ కౌన్సిలర్ నీలా గౌడ్ మున్సిపల్ కో అప్షన్ సభ్యులు షంషోద్దీన్, ఇక్రా పాఠశాల ఫౌండర్ సయ్యద్ హుస్సేన్ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ అబ్దుల్ హమీద్ మాజీ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్ బి ఆర్ ఎస్ నాయకులు నవీద్ పాషా మన్నన్ ఖాజీ షాబుద్దీన్ సాబ్ మీర్జా అజిజుల్లా బేగ్ పిఇటి గోపాల్ సార్ లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు అంబదాస్ మిత్రులు కాంత్ కుమార్ పాల్గొన్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయబృందం మరియు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

- రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది!

- రైతులు ఎవరు ఆ ధైర్య పడొద్దు!

- ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఏప్రిల్ 22 వాయిస్ టుడే : రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శాస్త్రి నగర్, వ్యవసాయ మార్కెట్, కదంబపూర్, సుద్దాల, రేగడి మద్దికుంట గ్రామాలలో సింగిల్ విండోల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలంలో పదిహేను వందల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశారని తెలిపారు. మండలంలో రైతుల మక్కలు అధికంగా పండించారని మక్కలు కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసేందుకు వీలులేదని త్వరలోనే స్థలం చూసి కొనుగోలు కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేస్తామని అన్నారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉందని రైతులెవరు నష్టపోవద్దని సంకల్పంతో కొనుగోలు చేపడుతోందని సుల్తానాబాద్ మండలంలోని పదహారు కోట్ల పై చీలికు బోనస్ రైతులకు వచ్చిందని తెలిపారు. గత వర్షాకాలంలో ఎనిమిది కోట్ల డెబ్భై ఒకటి లక్షలు వచ్చాయని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలుస్తున్నారన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కటింగ్ పేరుతో నిలుపు దోపిడి చేశారని పదిహేను కిలోల నుండి ఇరవై కిలోల వరకు కట్ చేసిన సందర్భాలు ఉన్నాయాలని అలాంటివి ఏవి లేకుండా నేడు ఐదు పసళ్ళు గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేశామని తెలిపారు. రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా వరి ధాన్యానికి పదిహేను శాతం మ్యాచర్ వచ్చేలా చూడాలని కోరారు. సంబంధిత జిల్లా కలెక్టర్ వ్యవసాయ సింగల్ విండో తదితర అధికారులు అందుబాటులో ఉన్నారని రైతులు ఎవరు ధైర్యపడవద్దని రైతులకు వడగళ్ల వానలు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని సంచులు కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు అలాగే రైతుల వివిధ రకాల ధాన్యానికి సంబంధిత రేట్లను సూచించే పట్టికలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తామని ఆ బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, సాయిరి మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల రాములు చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, దుగ్యాల సంతోష్ రావు, మున్సిపల్ కౌన్సిలర్ లు, గాజుల రాజమల్లయ్య, కందునూరి సమత కుమార్, గరిగే శోభారాణి శ్రీనివాస్, చింతల రాజు, గాదాసు మంజుల రవీందర్,సంఘం పర్సన్ ఇంచార్జ్ ఎన్ వెంకటేశ్వర్లు,సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్, సిబ్బంది ఆరేపల్లి రాజు, శ్యామ్ కుమార్ నాగరాజు, మాజీ ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో త్రాగునీరు నిరంతరం సరఫరా!

గోదావరిఖని, ఏప్రిల్ 22.(వాయిస్ టుడే) : త్వరలో నగరమంతా 24 గంటల మంచి నీటి సరఫరా ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నట్లు రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ వెల్లడించారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా మేయర్ మహంకాళి స్వామితో కలిసి 59 వ డివిజన్ అశోక్ నగర్ , గాంధీ నగర్ , మార్కండేయ కాలనీ ప్రాంతాలలో బుధవారం పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రామగుండం లో రోజు విడిచి రోజు మాత్రమే సరఫరా జరుగుతుండగా తాము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి రోజూ ఇస్తున్నామని అన్నారు . నిండు వేసవిలోనూ నీటి కొరత రాకుండా సరఫరా జరుగుతున్నదని అన్నారు. ప్రతి ఇంటికి నిరంతరాయంగా నీటి సరఫరా చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. నీటి పైప్ లైన్ లలో లీకేజీలను యుద్ద ప్రాతిపదికన మరమ్మత్తు చేయాలని సంబందిత సిబ్బందిని ఆదేశించారు. డ్రైనేజీ ల వద్ద మంచి నీటి సరఫరా పైప్ లైన్ లలో లీకేజీలు ఏర్పడినప్పుడు మరింత అప్రమత్తంగా ఉండి వెంటనే అరికట్టాలని అన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ కలుషిత నీరు పైప్ లైన్లలోకి చేరకుండా నివారించాలని అన్నారు. తన పర్యటనలో భాగంగా మార్కండేయ కాలనీ లోని ఒక విద్యా సంస్థ వద్ద చుట్టు ప్రక్కల వారు చెత్త వేయడాన్ని గమనించి అలాంటి చోట్లలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సదరు విద్యా సంస్థ నిర్వాహకులకు అవగాహన కల్పించి పరిసరాలన్నీ దత్తత తీసుకొని రోజూ సానిటేషన్ వారే చేసేలా ప్రేరేపించాలని అన్నారు. నగరం శుభ్రంగా, సుందరంగా ఉండాలంటే ప్రజలు , వివిధ వ్యాపార సంస్థల భాగస్వామ్యం తప్పనిసరని అన్నారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి కాలువల్లో పూడిక తీయించడానికి మేయర్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు.

నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ఏండ్ల తరబడి పూడిక తొలగించకపోవడంతో చుట్టు ప్రక్కల దోమలు , ఈగలు , పందులు పెరుగుతూ అనారోగ్యకర పరిస్థితులు నెలకొని వ్యాధులు విజృంభిస్తున్న విషయం గమనించాలని అన్నారు. కాలువల్లో పూడిక తీత ఒక మహా యజ్ఞం లా చేపడుతున్నామని అన్నారు. ఇక ముందు కాలువలో చెత్త వేసే వారి ఫోటోలు తీసి నగర పాలక సంస్థ సిబ్బందికి ఇస్తే సదరు వ్యక్తులకు జరిమానా విధిస్తామని అన్నారు. మెప్మా ఆర్ పి లు , వార్డు అధికారులు , వార్డు అసిస్టెంట్ లు ఎఏ మేరకు ఇంటింటా అవగాహన కల్పించాలని అన్నారు. కాగా ఈ సంధర్భంగా రోడ్డు మీదకు వచ్చేలా ఇంటి ముందు కట్టిన మెట్లు , గద్దెలు తొలగించారు. పాత విద్యుత్ స్తంభాలు రోడ్డుకు అడ్డు లేకుండా మరో చోట కొత్త స్తంభాలు వేయాలని ట్రాన్స్ అధికారులకు మేయర్ ఆదేశాలు జారీ చేశారు. కొత్త పైప్ లైన్లు వేసి ఇంటింటా నల్లా కనెక్షన్ వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య స్థానిక కార్పోరేటర్ బాలసాని తిరుపతి తో పాటు కార్పొరేటర్లు వడ్లూరి రవి, దాసరి సాంబ మూర్తి , ధూళికట్ట సతీష్ , తాళ్ళపెల్లి యుగంధర్, చిదురాల నాగరాజు నాయకులు కజంపురం రాజేందర్ , మారెల్లి రాజిరెడ్డి , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురువీర , ఇ ఇ రామన్ , టి పి ఎస్ నవీన్ , ఎ ఇ మీర్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం నియోజకవర్గాన్ని మోడల్ నియోజవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే) హనుమాన్ జంక్షన్ : గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. గ్రామంలోని పీవీ ఉ ఏకేఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. అలాగే గ్రామంలో సుమారు రూ.1.5 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను కూడా ప్రారంభించారు. ఈ లోసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో వేలేరు గ్రామంలో ఈ రోడ్డు చాలా దారుణంగా ఉండేదని, వర్షం పడితే విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడేవారని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేశామని తెలిపారు. ఈ క్రమంలో చీఎ-16 నుండి ఎస్సీ కాలనీ వరకు రూ.80 లక్షలు, హైస్కూల్ రోడ్డుకు రూ.21 లక్షలు, బీసీ కాలనీ నుండి ఎస్టీ కాలనీ వరకు రూ.40 లక్షలు, కొత్త వేలేరు సీసీ రోడ్డుకు రూ.11 లక్షలతో పనులు చేపట్టి పూర్తి చేసినట్లు వివరించారు. పాఠశాల అభివృద్ధికి విరాళాలు అందించిన దాతలను ఆయన అభినందించారు. చదివిన పాఠశాలకు సహాయం చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి స్కూల్ డ్రాపౌట్స్ తగ్గించి, ప్రతి విద్యార్థికి మంచి విద్య అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల గన్నవరం వెనుకబడిందని విమర్శించిన ఆయన, రాబోయే రోజుల్లో గన్నవరం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.బాపులపాడు ఎంపీడీవో జోగేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ మల్లిక, జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్, బాపులపాడు మండల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, గన్నవరం ఏ.యం.సి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, గరికపాటి శివశంకర్, మొవ్వ వెంకటేశ్వరరావు, బీజేపీ జిల్లా నాయకులు తోట మురళీధర్, వేములపల్లి శ్రీనివాసరావు, ఆళ్ల గోపాలకృష్ణ, వేగిరెడ్డి పాపారావు, కాజా సురేష్, అవిర్నేని భవాని శంకర్, అంగడాల సీతారామస్వామి, దోనవల్లి రామారావు, అవిర్నేని హేమ సూర్యప్రసాద్, రాచప్రోలు సతీష్, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, అట్లూరి శ్రీనివాసరావు, గార్లపాటి రాజేశ్వరరావు, మొవ్వ వేణుగోపాల్, కలపాల కుమార్, దుట్టా శివన్నారాయణ, కొమ్మారెడ్డి రాజేష్, చలసాని శ్రీనివాసరావు, కొల్లూరు చంద్రకాంత్, సుంకర రాజా వేణుగోపాల్, లంకా అజయ్, వి.ఎస్.ఆర్ కృష్ణ ప్రసాద్ (నాని), కొల్లి లక్ష్మీ నారాయణ, ఆర్నేపల్లి సూరిబాబు,అన్నే చైతన్య, గరికపాటి వెంకటేశ్వరరావు, చిలకపాటి శ్రీనివాసరావు, చెన్నుబోయిన సాంబశివరావు పాల్గొన్నారు.

16వ వార్డులో మౌలిక వసతులు కల్పించాలి

మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్లకు స్థానిక వార్డు కౌన్సిలర్ అల్మారి పావని వినతి

మక్తల్ ఏప్రిల్ 22 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మున్సిపాలిటీలోని 16వ వార్డు పరిధిలో మౌలిక వసతులు కల్పించాలని, విద్యుత్తు, తాగునీరు, ఇతర సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరుతూ స్థానిక వార్డు కౌన్సిలర్ అల్మారి పావని... మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, కమిషనర్ లకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం తీవ్ర ఎండలు ఉన్నందున తాగునీటి కొరత తీవ్రంగా ఉందని, దీంతో పాటు వీధి దీపాలు లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, విద్యుత్ సమస్య సైతం తీవ్రంగా ఉందని వారి దృష్టికి తీసుకువచ్చారు. వీధి దీపాల ఏర్పాటు కోసం 50 ఎల్ఈడి బల్బులు, 9 మీటర్ల పోల్స్, ఆరు స్టార్టర్ బాక్సులు, ఐదు బోర్ మోటార్లు, 100 మీటర్ల సర్వీస్ వైర్ కేటాయించాలని కోరారు. స్పందించిన చైర్పర్సన్, కమిషనర్... త్వరలోనే సమస్యను పరిష్కరించి సామాగ్రి అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అల్మారి రవి కుమార్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ శాలం, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాకిటి శ్యామ్, గుడెబల్లూర్ నాగరాజ్, 16వ వార్డు సభ్యులు రామ్ నారాయణ, రంజాన్ రాజా, వలంపల్లి మధు, మహమ్మద్, అమ్రేష్, అనంపల్లి రమేష్, కడేచూర్ రాజేష్ కుమార్, దామరగిద్ద రాము, వినయ్ కుమార్ , వన్నె శ్రీహరి, శేఖర్, అంబాదాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలల తనిఖీ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్-22 వాయిస్ టుడే : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వెల్ఫేర్ వీక్ సందర్భంగా హాస్టళ్లు, గురుకులాల్లో చేపట్టిన చిన్నపాటి మరమ్మత్తు పనులను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం ఫీల్డ్ సందర్శనలో భాగంగా సుల్తానాబాద్ ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి అక్కడ సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,డోర్లు, కిటికీల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాలను సాయంత్రం వరకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన బడ్జెట్ విడుదలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హాల్‌ను పరిశీలించి, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని మరమ్మత్తు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అలాగే విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, కిచెన్ పరిసరాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని, ఆహారం నిల్వ విధానాన్ని తనిఖీ చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమాచార్య, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

జమ్మికుంట ఏప్రిల్ 22 (వాయిస్ టుడే): బుధవారం రోజు జమ్మికుంట పాత మార్కెట్ కార్యాలయ ప్రాంగణం యందు, ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్, జమ్మికుంట ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ ద్వార వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ముఖ్య అతిదిగా వచ్చి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న- సదానందం మరియు పాలకవర్గ సభ్యులు కలిసి ప్రారంభించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ రైతులు మీరు పండించిన వరి ధాన్యమును గ్రామాల్లో తక్కువ ధరలకు అమ్మి నష్టపోకుండా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు గ్రేడ్ --ఏ రకానికి ధర 2,389/- కు అమ్ముకోగలరు అని తెలియజేశారు. రైతులకు అందుబాటులో త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, అన్నీ సౌకర్యాలు కల్పించడం జరిగినది కావున రైతులు నేరుగా మార్కెట్ యార్డ్ కి వచ్చి మీ యొక్క ధాన్యమును అమ్ముకోవాలని, ఎండలు ఎక్కువగా ఉన్నందున అధికారులకు సూచనలిస్తూ రైతులకు బార్డాన్ సంచులు, సుతీలు, అందుబాటులో ఉంచుతూ కాంటాలు తొందరగా అయ్యే విధముగా చూసుకోవాలి అన్నారు. ఆకాల వర్షం వచ్చినప్పుడు రైతులకు టార్పలిన్స్ ఇవ్వపలెను, తేమ సాకుతో మిల్లుల వద్ద కోతలు, తరుగు పెట్టినచో వెంటనే మా దృష్టికి తీసుకవస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమములో చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న- సదానందం, వైస్ -- చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కమిటి గౌరవ సబ్యులు, శ్రీపతి రెడ్డి, సూర్య, రాజేశ్వర్ రావు, సదానందం, దీక్షిత్, తిరుపతి, శ్రీనివాస్, రషిద్, సునీల్, శ్యాం కుమార్, మార్కెట్ సిబ్బంది, అడ్తిదారులు, ఖరీదుదారులు, హమాలీ, దాడువాయి కార్మికులు, రైతుసోదరులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
గురువారం 23 ఏప్రిల్ 2026

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయండి

ఇల్లందకుంట ఏప్రిల్ 22 (వాయిస్ టుడే): బుధవారం రోజున ఇల్లందకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో ఈనెల 23, 24,25 తేదీల్లో జరగనున్నాయి.

ఈ మహాసభలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకోవడం జరుగుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని ముందుకు వెళుతుంది. ఈ మహాసభలో రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కారం కోసం తీర్మానాలను చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, సీటు ప్లస్ 50% లెక్కగట్టి అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించే విధంగా మహాసభ తీర్మానం చేస్తుంది. రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు సకాలంలో అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని. కరీంనగర్ జిల్లాలో వరి కోతలు మొదలై 20 రోజులు దాటుతున్న ఇప్పటివరకు వడ్ల కొనుగోలు సెంటర్లు తూతూ మంత్రంగా ప్రారంభిస్తున్నారు, ప్రభుత్వం వెంటనే జిల్లాలో ఉన్న అన్ని కొనుగోలు సెంటర్లు ప్రారంభించి వెనువెంటనే వడ్ల కొనుగోలు చేయాలని అన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎం ఎల్ ఏ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట ఏప్రిల్ 22 (వాయిస్ టుడే): కమలాపూర్ మండలం, ఇల్లంతకుంట మండలం, వీణవంక మండలం, జమ్మికుంట మండలాలలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఈరోజు హుజురాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. రైతులు కష్టపడి పండించిన పంటకు సరైన ధర లభించేలా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకూడదని, అనవసరంగా కోతలు విధించకుండా న్యాయంగా కొనుగోళ్లు జరపాలని సూచించారు. అదేవిధంగా మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలని, తేమ శాతం కొంచెం అటు ఇటు ఉన్నా రైతులకు అనుకూలంగా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. రవాణా చేసే ధాన్యంని జి పీ ఎస్ లో ఆన్లైన్ చేసి రైతులు అనవసరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఆ నిర్ణయాన్ని రద్దు చేయాలని కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రైతులు మార్కెట్ యార్డ్‌కు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని, తూకం, హమాలి, రవాణా మరియు చెల్లింపుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సుడా పనుల పై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం

పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసి కొత్త పనులకు టెండర్లు ఖరారు చేయాలి

అధికారులను ఆదేశించిన సుడా చైర్మన్, వైస్ చైర్మన్

కరీంనగర్,ఏప్రిల్ 22(వాయిస్ టుడే): సుడా పనులపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,సుడా వైస్ ఛైర్మన్ మరియు మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని కొత్త పనులకు టెండర్లు పిలవడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.సుడా కమర్షియల్ బిల్డింగ్ మొదటి విడత పనులు చివరి దశకు వచ్చాయని ఆది పూర్తి కాగానే మిగతా పనులకు టెండర్లు పిలవాలని రాజీవ్ చౌక్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం మరియు రాజీవ్ చౌక్ సుందరీకరణ పనులు ఐడిఎస్ఎంటి మరియు వర్టికల్ గార్డెన్లు తదితర పనులను మే 21 లోగా పూర్తి చేయాలని మే 21 న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథులచే ప్రారభించుకుందామని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఎస్ఈ రాజ్ కుమార్,ఈఈ శివానంద్, డిఈఈలు రాజేంద్ర ప్రసాద్, వెంకటేశ్వర్లు ఎఈఈలు సతీష్, సతీష్,పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలి

వ్యతిరేక ఐక్య పోరాట అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో నెల రోజులుగా నిరసన దీక్షలు.

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ టాప్ర ఆధ్వర్యంలో

జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, హుజురాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య

హుజురాబాద్ ఏప్రిల్ 22 (వాయిస్ టుడే): హుజరాబాద్ పట్టణానికి సిర్సపల్లి గ్రామ శివారుకు మధ్యలో ప్రతిపాదించిన వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టు రద్దు కొరకు వేస్ట్ టు ఎనర్జీ వ్యతిరేక ఐక్య పోరాట అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో గత నెల రోజులు గా నిరసన దీక్షలు కొన సాగుతున్న సందర్భంలో బుధవారం రోజు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ టాప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, హుజురాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, బీసీ జేవీసీ అధ్యక్షులు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్ ఆధ్వర్యంలో బుధవారం రోజు నిరసన దీక్షను కొన సాగించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్ష పోరాట నాయకులు మాట్లాడుతూ, వేస్ట్ టు ఎనర్జీ డంపు ప్రాజెక్టు నిర్మాణం వలన చెత్తలోని రసాయనాలు భూమిలో ఇంకిపోవడం వల్ల దాదాపు 25 కిలోమీటర్ల వరకు భూమిలోని నీరు కలుషితమై ఎలాంటి పంటలు పండక పోవడమే కాకుండా కలుషిత నీరు త్రాగడం వలన ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురి కావడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వేస్ట్ టు ఎనర్జీ లో భాగంగా ఎనర్జీని ఉత్పత్తి చేయుటకు చెత్త పదార్థములను కాల్చడం వలన వచ్చేటువంటి డయాక్సిన్ వంటి విష వాయువులు గాలినికలుషితం చేయడం మూలంగా పరిసర ప్రాంతాల ప్రజలు లంగ్స్ క్యాన్సర్ కు గురికావడమే కాకుండా మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు జలుబు, దగ్గు, వంటి దీర్ఘకాలిక వ్యాధులతో అనారోగ్యానికి గురై తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని ఆందోళనను ఆవేదనను వ్యక్తం చేసినారు. ఇప్పటికైనా ఈ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు పార్టీలకతీతంగా ముందుకువచ్చి ఐకమత్యంగా ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణాన్ని రద్దు చేయించవలసిన బాధ్యత నాయకులందరి పైన ఉందని ఈ వేదిక ద్వారా డిమాండ్ చేసినారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల యొక్క ఆవేదనను గమనించి ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని రద్దు చేస్తున్నట్లు వెంటనే ప్రకటించాలని కోరుతూ, ఈ ప్రాజెక్టును జనావాసాలు లేని ప్రాంతానికి తరలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలకల ఈశ్వర్ రెడ్డి, కొలిపాక సమ్మయ్య, ఎడవెల్లి కొండాల్ రెడ్డి, తులసి లక్షణామూర్తి, పిరమిడ్ సొసైటీ సభ్యులు అనిల్, తడిక మల్ల శేఖర్, పెన్షనర్స్ బి.వెంకటయ్య, జి. సాంబయ్య, డి.హరికిషన్, జి. బుచ్చిరాజం, ఎం.వీరస్వామి, టి.రమేష్, మేకల మొగిలి, టి. శ్రీహరి, సాదుల రవీందర్, బీసీ నాయకులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, రావుల రాజేష్, ఇప్పకాయల సాగర్, మార్త రవీందర్, జెకె.ప్రభాకర్, మావునూరి ప్రవీణ్, గోస్కుల మధుకర్, నడిగోటి రమేష్, కొలిపాక క్రాంతి, ఆర్ టి ఐ సభ్యులు పల్లె సతీష్, బండ నరేందర్, ఎగ్గొజ్ ప్రసాద్, శనిగరం రవీందర్, తిరగ మల్ల నాగార్జున, స్టీరింగ్ కమిటీ సభ్యులు తూముల హనుమంతరావు, వేల్పుల రత్నం, వెంకట్రావు, తునికి సమ్మయ్య, పర్లపల్లి అశోక్, పోగు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కవ్వంపల్లికి కృతజ్ఞతలు తెలిపిన దావు సంపత్ రెడ్డి

తిమ్మాపూర్,ఏప్రిల్ 22(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియామకమైన తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీకి చెందిన దావు సంపత్ రెడ్డి మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. హైదరాబాద్ లో డాక్టర్ కవ్వంపల్లి నివాసానికి వెళ్లిన దావు సంపత్ రెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించిన పార్టీ కరీంనగర్ జిల్లా కమిటీలో సంపత్ రెడ్డికి చోటు లభించింది.ప్రాముఖ్యంగల జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి రావడంపై సంపత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ తన పేరును సిఫారసు చేసిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను హైదరాబాద్ లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాచర్ల శ్రీనివాస్, మొండయ్య యాదవ్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ రద్దు కోసం రోడ్డెక్కిన బీజేపీ

భారీ నిరసన ప్రదర్శన, రాస్తారోకో.. ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం...

రంగంలోకి దిగిన పోలీసులు.. బిజెపి నాయకులు , కార్యకర్తల మధ్య తోపులాట... బిజెపి శ్రేణుల అరెస్ట్....

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతామంటే ఊరుకోం...

హుజురాబాద్ ప్రజానీకానికి, రైతాంగానికి కీడు, హాని తలపెట్టాలని చూస్తే ఎంతకైనా తెగిస్తాం....

డంపింగ్ యార్డ్ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ సర్కార్ వెనక్కి తగ్గాలి..

ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళితే తీవ్ర పరిణామాలు ఉంటాయి...

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

హుజురాబాద్ ఏప్రిల్ 22 (వాయిస్ టుడే): హుజురాబాద్ రూరల్ మండలం సిర్సపల్లి శివారులో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని , డంపింగ్ యార్డ్ రద్దు ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ హుజురాబాద్ పట్టణ , రూరల్ నాయకులు , కార్యకర్తలు జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రోడ్డెక్కారు. హుజురాబాద్ పట్టణంలో భారీ నిరసన ప్రదర్శన, రాస్తారోకో చేపట్టారు. బిజెపి శ్రేణులు చేపట్టిన రాస్తారోకోతో ఎక్కడికక్కడ వాహనాలు స్తంభించిపోయాయి. ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని చక్కదిద్దడానికి పోలీసులు రంగ ప్రవేశం చేసి నాయకులు కార్యకర్తలను చదరగొట్టే ప్రయత్నం చేయడంతో పోలీసులకు బిజెపి శ్రేణుల మధ్య వాగ్వాదం తోపులాట జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను కూడా ఈ సందర్భంగా దహనం చేశారు. అనంతరం బిజెపి శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన చేపట్టిన బిజెపి శ్రేణులపై పోలీసులు , రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు దారుణమని మండిపడ్డారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన పర్యావరణ కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ప్రజలకు ఆరోగ్య నష్టం, రైతులకు పెద్ద నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే చిత్తనిల్వల వల్ల భూగర్భ జలాలు కలుషితం కావడం, పంటలు నష్టపోవడం, పశువులకు ఇబ్బంది కలిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూనుకొని ఇక్కడి ప్రాంతంలో అశాంతిని, అల్లకల్లోల్లాన్ని సృష్టించిందని తీవ్ర విమర్శలు చేశారు. నెల రోజులుగా హుజురాబాద్ లోని అన్ని వర్గాల ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు , అన్ని కుల సంఘాలు జేఏసీగా ఏర్పడి డంపింగ్ యార్డ్ రద్దు కోసం పోరాటాలు, ఉద్యమాలు, నిరసనలు, నిరాహార దీక్షలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రజల, రైతుల జీవితాలతో చెలగాటమాడుతామంటే ఊరుకోమని, వారికోసం ఎంతకైనా తెగిస్తామని ఆయన ఈ సందర్భంగా వార్నింగ్ ఇచ్చారు. ప్రజల మనోభావాలను అర్థం చేసుకోకుండా, గుర్తించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడం, ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ప్రజావ్యతిరేక తనుమూటగట్టుకుందన్నారు . హుజురాబాద్ ప్రజలంతా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరుపై ఆగ్రహంగా ఉన్నారని , ఆ ఆగ్రహం కట్టలు తెంచుకోకముందే డంపింగ్ యార్డ్ రద్దు ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ రద్దు విషయంలో కాంగ్రెస్ , బిఆర్ఎస్ రెండు పార్టీలు రాజకీయ డ్రామాలే చేస్తున్నాయన్నారు. డంపింగ్ యార్డ్ రద్దు కోసం కపట నాటకాలు ఆడుతున్నారని, ఈ విషయంలో ఆ పార్టీలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. ఆ రెండు పార్టీలు రాజకీయాలు పక్కనపెట్టి ప్రజల , రైతుల భవిష్యత్తు కోసం ఆలోచన చేయాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని మార్చుకొని ,డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, డంపింగ్ యార్డ్ రద్దు ప్రకటన వెంటనే చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, హుజురాబాద్ సత్త చూపెడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు, బిజెపి రాష్ట్ర, జిల్లా , వివిధ మండల నాయకులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

RNI No: TGTEL/2024/2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..

కరీంనగర్ జిల్లాలో భగ్గుమన్న ఆర్టీసీ కార్మికుల సమ్మె

సమ్మెకు మద్దతు తెలిపిన టీఆర్వీ నాయకులు.

కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తాం

రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా

కరీంనగర్,ఏప్రిల్ 22(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ జేఏసీ చేపట్టిన సమ్మెకు కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆర్టీసీ కార్మికులకు సంపూర్ణ మద్దతును ప్రకటించింది. కరీంనగర్ జిల్లా కేంద్రంలో డిపో వద్ద కొనసాగుతున్న కార్మికుల నిరసనలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా,జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు సేవలందిస్తూ,ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దురదృష్టకరమని విమర్శించారు.కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కార్మికులతో కలిసి మేము పోరాటం చేస్తామని, కార్మికుల విజయమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యం అని వారు చెప్పుకొచ్చారు.ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే, కార్మికులు సమ్మె బాట పట్టిన కారణంతో ప్రభుత్వం అనుభవం లేని ప్రైవేట్ డ్రైవర్లను పెట్టి బస్సులను నడిపించడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వలన కరీంనగర్ జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదానికి రాష్ట్ర రవాణా మంత్రితో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి. పోలీసులు కార్మికులను బెదరించం ఆపి బస్సు ప్రమాదానికి కారణమైన రవాణా మంత్రి మరియు ముఖ్యమంత్రిపై కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండివైఖరి వీడి, తక్షణమే కార్మికులతో చర్చలు జరపి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని,లేని యెడల కార్మికులతో కలిసి సమ్మె ఉధృతం చేస్తామని టిఆర్వీ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా,జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ,మైనార్టీ ప్రెసిడెంట్ వాజిద్,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మహబూబ్ అలీ,జిల్లా ఉపాధ్యక్షులు సురేష్,మైనార్టీ ప్రధాన కార్యదర్శి అంకుష్,జిల్లా మహిళా కార్యదర్శి ఇశ్రత్,టౌన్ ప్రధాన కార్యదర్శి రమేష్,టౌన్ మహిళా అధ్యక్షురాలు జింక లావణ్య,కొత్తపల్లి మండల మహిళా అధ్యక్షురాలు ఓర్సు విమల,తిమ్మాపూర్ మండల ప్రధాన కార్యదర్శి దురుశెట్టి చందు, పార్టీ నాయకులు చిగుర్ల మోహన్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించండి

మండలాల్లో అధికారులు సంయుక్త తనిఖీలు చేయండి: కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, ఏప్రిల్ 22(వాయిస్ టుడే):యాసంగి ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని,రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.కొత్తపల్లి మండలం మల్కాపూర్ లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్, ఆర్డీవో మహేశ్వర్,సివిల్ సప్లై ఆఫీసర్ నర్సింగరావు,డీఎం రజనీకాంత్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు,నీడ వంటి వసతులు కల్పించాలని అన్నారు.అకాల వర్షాల కారణంగా ఎటువంటి నష్టమూ వాటిల్లకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అన్ని కేంద్రాల్లో తూకం, తేమయంత్రాలు సరిగ్గా పనిచేసేలా చూడాలని, ఎక్కడైనా మరమ్మతులకు గురైతే వెంటనే మరొకటి ఏర్పాటు చేయాలని అన్నారు.ఎండ తీవ్రత దృష్ట్యా వీలైనంత మేర ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోలు చేపట్టాలన్నారు.రైతులు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెడికల్ కిట్లు,ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు,ఏఎన్ఎం సేవలు అందుబాటులో ఉండాలని అన్నారు.గత ఏడాది కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా ధాన్యం కొనుగేళ్ల గణాంకాలను పరిశీలిస్తూ ప్రస్తుత యాసంగి కొనుగోళ్లకు అదేవిధంగా సన్నద్ధం కావాలని సూచించారు. మండలాల వారీగా ధాన్యం కొనుగోళ్లను మండల ప్రత్యేక అధికారులు,రెవిన్యూ,సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని,కొనుగోళ్ల రిజిస్టర్లు తనిఖి చేయాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ సమన్వయంతో కొనుగోలు పూర్తయిన ధాన్యం త్వరితగతిన మిల్లింగ్ కోసం వెళ్లేలా చూడాలని,కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు.ఈ సందర్భంగా ధాన్యం కుప్పలు,రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. యంత్రంతో ధాన్యంలోని తేమశాతం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని డీసీఎస్ఓను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్,తహసిల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అక్రిడిటేయేషన్ కార్డుల ప్రక్రియ పారదర్శకతతో పూర్తి చేయాలి

బాధ్యతాయుతంగా నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందించాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హన్మకొండ (వాయిస్ టుడే) : హన్మకొండ జిల్లాలో మీడియా అక్రిడిటేయేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్,జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ దరఖాస్తుల సంఖ్య,పరిశీలన విధానం గురించి డీపీఆర్ఓను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి అర్హత కలిగిన నిజమైన జర్నలిస్టులకే అక్రిడియేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. వృత్తి ప్రమాణాలు, అనుభవం, సంస్థ గుర్తింపు వంటి అంశాలను ప్రామాణికంగా పరిగణించాలన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, బాధ్యతాయుతంగా నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందించాలన్నారు. అక్రిడియేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి ప్రతి దశలో పారదర్శకత పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీపీఆర్ఓ ఆయూబ్ అలీ,డిప్యూటీ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ అరుణ,డీఏంఎస్సి సభ్యులు గడ్డం కేశవమూర్తి,బీఆర్ లెనిన్,వల్లాల జగన్, సంతోష్, నయీమ్, బుచ్చిరెడ్డి, మధు, సుధాకర్, గోకారపు శ్యామ్,బొల్లా ఆమర్ పాల్గొన్నారు.

కుట్రల కమిషన్‌పై హైకోర్టు తీర్పు చెంపపెట్టు

హైకోర్టు తీర్పుతో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

కాంగ్రెస్ పార్టీ కుట్రలు పటాపంచలు

ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ అన్యాయం చేస్తుంది..

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

ఆర్టీసీ డిపో 1 మరియు ఓల్డ్ డిపో వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఆర్టీసీ కార్మికులకు వద్దకు వినయ్ భాస్కర్ వెళ్లి మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి ఇప్పుడు మాత్రం హామీ అమలును విస్మరించిందని మండిపడ్డారు. ఆర్టీసీ కార్మికులు 41 రోజుల ముందే సమ్మె నోటీసులు ఇచ్చిన ఈ ప్రభుత్వం కనీసం స్పందించలేదని,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ కెసిఆర్ 90% పూర్తి చేశారన్నారు. ఆర్టీసీ కార్మికులకు పిఆర్సి ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని..ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఈ ప్రభుత్వం పరిష్కరించాలని వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు.

హనుమకొండ,వాయిస్ టుడే: కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వేసిన కమిషన్‌పై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కక్షపూరిత ధోరణికి చెంపపెట్టు అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,మాజీ శాసనసభ్యులు,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన కమిషన్‌పై బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో దాస్యం వినయ్ భాస్కర్ పార్టీ శ్రేణులతో కలిసి హనుమకొండ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా చేసేందుకు కేసీఆర్ ప్రపంచంలోనే గొప్పదైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం జరిగిందని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కుట్రపూరితంగా కేసీఆర్ ను బద్నాం చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ వేసిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

కాంగ్రెస్ పార్టీ కుట్రలు పటాపంచలు..

"గౌరవ హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కక్షపూరిత ధోరణికి చెంపపెట్టు. గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను వేధించేందుకు రాజకీయంగా అభాసుపాలు చేయాలనుకున్న కాంగ్రెస్ పార్టీ కుట్రలు హైకోర్టు తీర్పుతో పటాపంచలు అయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై వేసిన కమిషన్ అంతా ట్రాష్ అని గౌరవ హైకోర్టు తీర్పు సంతోషకరం" అని దాస్యం వినయ్ భాస్కర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ అన్యాయం చేస్తుంది..

తెలంగాణ రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ప్రభుత్వ మాజీ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. సమ్మెలో భాగంగా హనుమకొండ

కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

కరీంనగర్,ఏప్రిల్ 22(వాయిస్ టుడే): కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ కరీంనగర్లో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి.ఈ సందర్భంగా బారాస జిల్లా అధ్యక్షుడు జి వి కృష్ణా రావు మాట్లాడుతూ హై కోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కుట్ర పూరితంగా ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ నివేదిక అంతా తప్పుల తడకగా భావించి తొలి సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హై కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు.హై కోర్టు తీర్పు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తుందనే భావనతో రెండున్నరేళ్లుగా కాళేశ్వరం ప్రాజెక్టును పట్టించుకొని రేవంత్ రెడ్డి రిపేరింగ్ పేరిట హడావుడి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, నాయకులు పాల్గొన్నారు.

డ్రాయింగ్ బుక్స్, స్కెచ్ పెన్నులు , కుక్కర్ అందించిన కార్పొరేటర్ మాసం గణేష్

కరీంనగర్,ఏప్రిల్(వాయిస్ టుడే): ఐసిడిఎస్ పోషన్ పక్వాడలో భాగంగా కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు కోతి రాంపూర్ సెక్టార్,పోచమ్మ వాడ అంగన్వాడి సెంటర్లో డొనేషన్స్ డేను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ మాసం గణేష్ కార్పొరేటర్ హాజరై డొనేషన్ డే ను పురస్కరించుకొని పిల్లలకు డ్రాయింగ్ బుక్స్,స్కెచ్ పెన్నుల, అంగన్వాడి కేంద్రంలో వంటకు అవసరమైన కుక్కర్ అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాసం గణేష్ మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్ కోసం ఎంతో అవసరమని, పిల్లలను క్రమంగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల పనితీరు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ ఎస్ అరుణ మాట్లాడుతూ అంగన్వాడీలో పిల్లలు ఆటపాటల ద్వారా విద్య నేర్పిస్తారని, అంగన్వాడీ కేంద్రాలు ప్రైవేటు కంటే దీటుగా పనిచేస్తున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలన అంగన్వాడి కేంద్రానికి పంపించాలని సూచించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో లభిస్తున్న అన్ని రకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ ప్రోగ్రాంలో అంగన్వాడి టీచర్ సరూప, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సుడా చైర్మన్

కరీంనగర్, ఏప్రిల్ 22(వాయిస్ టుడే): రూరల్ మండలం నగునూరు, ఏలబోతారం,చామన్ పల్లి, బహదూర్ఖాన్ పేట్,దుబ్బపల్లి, చర్లభూత్కూర్ గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసిందని నరేందర్ రెడ్డి తెలిపారు. గత వారం రోజులుగా ధాన్యం వస్తుందని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన వెంటనే తూకం ప్రారంభించి మిల్లులకు ధాన్యం తరలించే వరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమాలలో ఏపీఎం రామ్మోహన్, పిఏసిఎస్ సిఈవో రమేష్,సినిలు రాజేశం,కృష్ణ,అశోక్ ఆయా గ్రామాల సర్పంచులు సాయిల్ల శ్రావణి,తప్పట్ల రాజు,బోగొండ అయిలయ్య, గుర్రంసంధ్య తిరుపతి రెడ్డి,మోతె ప్రశాంత్ రెడ్డి,కూర నరేష్ రెడ్డి,సుద్దాల కమలాకర్,బొద్దుల విజయ లక్ష్మి లక్ష్మణ్ పాల్గొన్నారు.

ధరిత్రి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

పర్యావరణ పరిరక్షణ కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ (వాయిస్ టుడే) : భూమిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్,కాలుష్య నియంత్రణ మండలి సంయుక్తంగా రూపొందించిన "ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ ఫోర్ట్‌నైట్ (ఏప్రిల్ 15--30)" పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెరుగుతున్న వాతావరణ,భూ కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పనిలో పర్యావరణ స్పృహ కలిగి ఉండాలని సూచించారు. పక్షం రోజుల పాటు నిర్వహిస్తున్న మదర్ ఎర్త్ ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు,ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలు మొక్కల నాటడం చేపట్టాలని పిలుపునిచ్చారు. అలాగే ఏక వినియోగ ప్లాస్టిక్‌ను నివారించడం,గుడ్డ సంచుల వినియోగాన్ని ప్రోత్సహించడం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం, పర్యావరణహిత కార్యక్రమాలపై అవగాహన పెంపొందించడం వంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం సైకిల్ ర్యాలీలు,ఉదయ నడకలు వంటి వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వెంకట గిరిరాజ్ గౌడ్,డిపిఆర్ఓ ఆయూబ్ అలీ,కుడా ప్లానింగ్ అధికారి అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**